ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సంగారెడ్డి
20
గురువారం 3 ఆగస్టు 2017



సర్కారు చదువుకే సై!



సంగారెడ్డిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల

- ఇంటర్ కళాశాలల్లో పెరిగిన ప్రవేశాలు
- గతేడాది 3,000 మందే చేరారు
- ఈసారి 4,160 మంది చేరిక
- ఉత్తమ ఫలితాల సాధనే కారణం
- ప్రభుత్వ విద్యపై నమ్మకం పెరిగింది
- ఆర్ఐవో కిషన్ చవాన్

4 లో


మాఫీ వడ్డీ ఇంకెప్పుడో!

- స్వయం సహాయక సంఘాలకు రూ.70 కోట్ల బకాయిలు
- ఏడాది నుంచి పట్టించుకోని ప్రభుత్వం
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న మహిళలు
- నిధులు వస్తే ఖాతాల్లో జమ చేస్తామన్న గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు

'మహిళలు ఆర్థికంగా ఎదగాలి. అప్పుడే సమాజంలో మార్పు సాధ్యమవుతుంది' అంటూ ప్రభుత్వం స్పష్టంగా చెబుతున్నది. కానీ వాస్తవం అందుకు విరుద్ధంగా ఉన్నది. స్త్రీ నిధి కింద స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇచ్చే రుణాలను సకాలంలో చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తామని గతంలో ప్రభుత్వాలు ప్రకటించాయి. ఈ క్రమంలోనే చిరు వ్యాపారాలకు మహిళలు రుణాలు పొంది సకాలంలో చెల్లించారు. వాటికి సంబంధించిన వడ్డీ రూ.70 కోట్లను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. కానీ ఏడాది కాలంగా పట్టించుకోవడం లేదు. నిత్యం కార్యాలయాల చుట్టూ మహిళలు ప్రదక్షిణలు చేస్తున్నా.. స్పందనే లేదు. మరోవైపు ప్రభుత్వం చెల్లిస్తే మహిళల ఖాతాల్లో జమ చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు.

5 లో





టవర్ ఎక్కిన సురేందర్‌రెడ్డి

దూకి సచ్చిపోతా

- టవర్ ఎక్కి కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగి హల్‌చల్
- విధుల్లోకి తీసుకుని రెగ్యులర్ చేయాలని డిమాండ్
- ఆరు గంటల పాటు గుమ్మడిదలలో ఉత్కంఠ
- ట్రాన్స్ కో ఎస్ఈ హామీతో దిగొచ్చిన సురేందర్‌రెడ్డి
- ఊపిరి పీల్చుకొన్న గ్రామస్థులు, అధికారులు

5 లో



బతిమిలాడుతున్న ఎస్ఐ, తహసీల్దార్, గ్రామస్థులు

ఏఐసీసీ సౌత్‌జోన్ కో ఆర్డినేటర్‌గా గీతారెడ్డి



జహీరాబాద్: ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) సౌత్‌జోన్ రీజనల్ కో ఆర్డినేటర్‌గా మాజీ మంత్రి, జహీరాబాద్ ఎమ్మెల్యే జె.గీతారెడ్డి నియమితులయ్యారు. ఈ నెల 1వ తేదీన ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఆదేశాల మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ ద్వివేది గీతారెడ్డి నియామకాన్ని ఆమోదించారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీలో గీతారెడ్డికి కో ఆర్డినేటర్ పదవి రావడంతో కాంగ్రెస్ నాయకులు బుధవారం జహీరాబాద్‌లో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. గీతారెడ్డికి జాతీయ స్థాయిలో అరుదైన పదవి దక్కడం ఆమె పనితనానికి నిదర్శనమని పలువురు ప్రశంసిస్తున్నారు.

'డబుల్' స్పీడ్



కొల్లూరులో డబుల్ బెడ్‌రూం ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, అధికారులు

- పటాన్‌చెరులో ఊపందుకున్న ప్రక్రియ
- నియోజకవర్గంలో వెయ్యి ఇళ్లకు ప్రతిపాదనలు
- విలువైన స్థలాల కేటాయింపు
- పటాన్‌చెరులో 40, అమీన్‌పూర్‌లో 12 ఎకరాల కేటాయింపు

4 లో

కొల్లూరులో డబుల్ బెడ్ రూం

- స్థలాన్నిపరిశీలించిన జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి

ఇంటర్వ్యూ



అవినీతి అక్రమాలకు తావులేకుండా

డబుల్ బెడ్‌రూం ఇళ్లు

• మడుపు భూంరెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్

కొండపాక : ఎలాంటి అవినీతి అక్రమాలకు తావులేకుండా నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ మడుపు భూంరెడ్డి చెప్పారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం ఎలా సాగుతోంది ?

డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణం చురుగ్గా సాగుతోంది. పేదల కనీస వసతి అయిన సొంతింటి కల నెరవేర్చడానికి సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా ఈ పథకాన్ని రూపొందించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావొస్తున్నాయి ?

ఇప్పటివరకు లక్షా 60 వేల గృహాలు పూర్తికావొస్తున్నాయి. దసరాకు 49 వేల ఇళ్లలో గృహ ప్రవేశాలుంటాయి.

గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని ఇళ్లు నిర్మించనున్నారు ?

గ్రామీణ ప్రాంతాలు విడివిడిగా కాలనీలుగా ఇళ్లను నిర్మిస్తున్నాం. ఈ బడ్జెట్‌లో రూ. 17 వేల కోట్ల నిధులు కేటాయించారు. 31 జిల్లాలో 3 లక్షల గృహాలు నిర్మించడం లక్ష్యం.

పూర్వపు మెదక్ జిల్లాలో ఎన్ని గృహాలు మంజూరు చేశారు.

నిర్మాణాలు ఎంతవరకు వచ్చాయి ?

ఉమ్మడి జిల్లాలో 11,883 ఇళ్లకు కలెక్టర్లు అనుమతి ఇవ్వగా అందులో 2203 లబ్ధిదారులకు ఎంపిక చేశాం. 8796 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. వివిధ దశల్లో పనులు సాగుతున్నాయి.

సిద్దిపేట జిల్లాలో ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి ?

సిద్దిపేట జిల్లాలో 8092 ఇళ్లు మంజూరు కాగా వాటి నిర్మాణాలు సాగుతున్నాయి. 568 ఇళ్లు పూర్తయ్యాయి. లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించి అప్పగించాం.

ఇళ్ల నిర్మాణాల పర్యవేక్షణ నిర్మాణ బాధ్యతలు ఎవరు చూస్తున్నారు ?

పేదలకు సొంతింటి కల నెరవేర్చడం కోసం సీఎం కేసీఆర్ లక్ష్యం. పేదల కళ్లలో ఆనందాన్ని చూడటం సీఎం కోరిక. ఆ దిశగా డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించాలని నిర్ణయించారు. లబ్ధిదారుల ఎంపిక, నిర్మాణం పూర్తయ్యాక లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించే దాకా అంతా జిల్లా కలెక్టర్ల ఆధీనంలో పనులు సాగుతాయి. ఇళ్ల నిర్మాణంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారం అందించడాన్ని బాధ్యతగా తీసుకుంటున్నారు. గతంలో గృహ నిర్మాణ సంస్థలో పని చేసిన ఉద్యోగులను వివిధ శాఖలకు కేటాయించారు. ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్, ఆర్ అండ్‌బీ, ఇరిగేషన్, ఐటీడీఏ శాఖల వారు నిర్మాణ పనులు చూస్తున్నారు.



ఉద్యోగపర్వం





విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్

చరిత్రాత్మకం

విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ చరిత్రాత్మకమని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఐఎన్‌టీయూసీ (327) రీజినల్ అధ్యక్షుడు సార ప్రభాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి భూపాల్‌రెడ్డి తెలిపారు. అయితే విద్యుత్ సంస్థలో పని చేస్తున్న సిబ్బందికి సరైన సామగ్రి అందజేయకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ప్రతి గ్రామానికి ఒక జూనియర్ లైన్‌మన్‌ను నియమించాలని.. నాణ్యమైన పరికరాలను వాడేలా కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. రెగ్యులరైజ్ చేసిన కొత్త ఉద్యోగులకు ఓటు హక్కును కల్పించాకే విద్యుత్ ఉద్యోగుల యూనియన్‌కు ఎన్నికలు నిర్వహించాలన్నారు. అలాగే పలు విషయాలపై వారు మాట్లాడారు.. ఆ వివరాలు వారి మాటల్లోనే..

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నముఖ్యమంత్రి కేసీఆర్
- 20,903 మంది విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాల్లో కొత్త వెలుగులు
- ప్రమాదాల నుంచి రక్షణకు సిబ్బందికి సామగ్రిని అందజేయాలి
- సరైన మెటీరియల్ ఉపయోగించేలా కాంట్రాక్టర్లను ఆదేశించాలి
- విద్యుత్ ఉద్యోగుల యూనియన్ (ఐఎన్‌టీయూసీ) రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు సార ప్రభాకర్‌గౌడ్, భూపాల్‌రెడ్డి

సంగారెడ్డి టౌన్ : రాష్ట్రంలో 20,903మంది కాంట్రాక్టు ఉద్యోగులను ఆర్టిజన్లుగా గుర్తించి విద్యుత్ సంస్థలో విలీనం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విద్యుత్ బోర్డులోనే చరిత్రాత్మక నిర్ణయం. 25 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా చేరి విధులు నిర్వహిస్తున్న వారికి రెగ్యులరైజ్ చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావులకు 20,903 ఉద్యోగుల కుటుంబాలు రుణపడి ఉంటాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఉమ్మడి మెదక్ జిల్లాలో 1850 మంది కాంట్రాక్టు ఉద్యోగులుండగా 1736 మంది ఉద్యోగులకు రెగ్యులరైజ్ అయింది. ఇందులో హైస్కిల్డ్ కింద 14 మంది, స్కిల్డ్ కింద 1452 మంది, సెమీ స్కిల్డ్ కింద 134 మంది, అన్‌స్కిల్డ్ కింద 136 మంది కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులరైజ్ కానున్నారు. తెలంగాణ సాధన కోసం సాగిన ఉద్యమంలో విద్యుత్ ఉద్యోగుల పాత్ర అమోఘం. మా సేవలు గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులరైజ్ చేసి 20,903 మంది విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం వల్లే ఉద్యోగులకు పదోన్నతులు, కొత్త ఉద్యోగాలు లభిస్తున్నాయి.

ఎర్త్ రాడ్‌లు లేకపోవడం వల్లే ప్రమాదాలు

విద్యుత్ సంస్థలో పని చేస్తున్న జూనియర్ లైన్‌మెన్లు, హెల్పర్లు, లైన్‌మెన్లకు ఎర్త్ రాడ్‌లు సరఫరా చేయకపోవడం వల్లే విద్యుత్ ప్రమాదాలు కొనసాగుతున్నాయి. విద్యుత్ బోర్డు నుంచి ఎర్త్‌రాడ్లు, రబ్బర్ హ్యాండ్‌గ్లౌజులు, హెల్మెట్లు, రెయిన్‌కోర్టులు, షూస్‌లు సరఫరా అవుతున్నప్పటికీ స్టోర్ రూంలకే పరిమితం అవుతున్నాయి. కింది స్థాయి సిబ్బందికి వాటిని అందజేయడం లేదు. దాంతో విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ తీగల వల్ల ప్రమాదాలు సంభవించి ఉద్యోగులు మృత్యువాత పడుతున్నారు. కిందిస్థాయి ఉద్యోగులందరికీ ఎర్త్‌రాడ్‌లు, రబ్బర్ హ్యాండ్ గ్లౌజులు, హెల్మెట్‌లు, రెయిన్‌కోర్టులు, షూస్‌ను పంపిణీ చేయాలి. అలాగే ప్రతి గ్రామానికి ఒక జూనియర్ లైన్‌మన్‌ను నియమించినప్పుడే నాణ్యమైన విద్యుత్ సేవలను అందించగలుగుతాము.

కాంట్రాక్టర్లపై ఒత్తిడి పెంచాలి

విద్యుత్ స్తంభాలు, సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో పాటు తదితర పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల విద్యుత్ ఉద్యోగులు ఇబ్బందుల పాలవుతున్నారు. నాణ్యమైన పరికరాలను వాడేలా కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరమున్నది. బ్రాండెడ్ మెటీరియల్‌ను వాడకపోవడం వల్ల విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో ఉద్యోగులతో పాటు సాధారణ పౌరులు, మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి.

కొత్త ఉద్యోగులకు ఓటు హక్కు కల్పించాలి

రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిన కొత్త ఉద్యోగులకు ఓటు హక్కును కల్పించిన తర్వాతే విద్యుత్ ఉద్యోగుల యూనియన్‌కు ఎన్నికలు నిర్వహించాలి. ఈ నెల 8న నిర్వహించాల్సిన విద్యుత్ ఉద్యోగుల యూనియన్ ఎన్నికలు సెప్టెంబర్ 8నాటికి వాయిదా పడ్డాయి. కొత్తగా పర్మినెంట్ అయిన 1736 మంది ఉద్యోగులకు ఓటు హక్కు కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి. అప్పటి వరకు ఎన్నికలు నిర్వహించకుండా వాయిదా వేయాలి.

రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

• శశికాంత్, రేషన్ డీలర్ల అసోసియేషన్ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు

ఉద్యోగపర్వం



రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రజలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తూ రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నెలకు కనీస వేతనంగా రూ.30 వేలు అందించాలి. రేషన్ డీలర్లకు వడ్డీలేని రుణాలు, కుటుంబసభ్యులకు హెల్త్ కార్డులు, ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి. ప్రజలకు నిత్యావసర వస్తువులు బియ్యం, కందిపప్పు, చక్కెర, గోధుమలు, గోధుమపిండి, సబ్బులు, పేస్ట్, టూత్ బ్రష్‌లు ఇతరత్రా 16 రకాల సరుకులు అందించి వాటి పై డీలర్లకు రూ. 2 చొప్పున కమీషన్ ఇవ్వాలి. మంత్రి ఈటెల రాజేందర్ నెల రోజుల సమయంలో డీలర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి హామీ మేరకు నిరాహార దీక్షను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నాం. ఇచ్చిన గడువులోపల సమస్యలు పరిష్కరించకుంటే తిరిగి సమ్మె చేస్తాం.

- సంగారెడ్డి రూరల్

పంటలకు రక్షణగా పశుపతినాథ్

భక్తి



• గంగాధర శర్మ, పురోహితుడు

తమ పనులకు వెళ్లే ముందు గ్రామంలోని పశుపతినాథ్ ఆలయంలో శివుడిని దర్శించుకుని వెళ్తే అనుకున్న పనుల్లో విజయం సాధిస్తారని భక్తుల నమ్మకం. సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామంలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు కలిసి తమ సామర్థ్యాన్ని బట్టి చందాలు వేసుకుని 2011లో ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయంలో లక్ష్మీగణపతి, ఆంజనేయస్వామి ఆలయాలు ఉన్నాయి. ఎక్కడా లేని విధంగా ఆలయాలకు టేకు కలపతో తయారు చేసిన తలుపులను అమర్చారు. ఈ ఆలయంలో రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా మర్కట లింగం కలిగి ఉండడం విశేషం. ఈ గ్రామంలో దో ఫసల్ (రెండు పంటలు) పండుతుండడం వల్ల ఎల్లప్పుడు పంటలు పాడవకుండా సుభిక్షంగా ఉండాలని ఈ ఆలయానికి పశుపతినాథ్ ఆలయంగా నామకరణం చేశారు. ఈ ఆలయంలో మహాశివరాత్రికి అభిషేకాలతో పాటు వరలక్ష్మి వ్రతాలు, హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతి యేట మార్చిలో ఆలయ వార్షికోత్సవాలు నిర్వహిస్తారు.



- సంగారెడ్డి రూరల్

శతాధిక వృద్ధురాలు మృతి

నారాయణఖేడ్: శతాధిక వృద్ధురాలు నెనావత్ బోజిబాయి(101) బుధవారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం అబ్బెంద కింది తండాలో మృతిచెందింది. బోజిబాయికి నలుగురు కుమారులు, ముగ్గురు కూతుళ్లు, మనుమళ్లు, మనుమరాళ్లు, మునిమనుమలు, మునిమనుమరాళ్లు కలిపి వంద మందికి పైగా కుటుంబసభ్యులున్నారు. బోజిబాయి సంపూర్ణ ఆరోగ్యంతో ఉందని తన పనులు తానే చేసుకునేదని పళ్లు కూడా పోయి మళ్లీవచ్చాయన్నారు. మృతి చెందడానికి కొద్ది సేపు ముందు కూడా భోజనం చేసిందని ఇంత వయస్సులోను ఆమె జొన్న రొట్టె కూడా తినేదని కుటుంబసభ్యులు తెలిపారు. బోజిబాయి అంత్యక్రియలు తండా శివారులో నిర్వహించారు.

ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు

వట్‌పల్లి: ప్రేమించి మోసగించిన వ్యక్తిపై చర్యల తీసుకోవాలని కోరుతూ బాధితురాలు ఫిర్యాదు చేసినట్లు స్థానిక ఎస్‌ఐ గణేష్ తెలిపారు. పట్‌పల్లికి చెందిన యువతి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలో గట్‌పల్లి గ్రామానికి చెందిన సీనియర్ విద్యార్థి సుభాష్‌తో పరిచయం ప్రేమగా మారింది. వీరిద్దరు తరచూ ఫోన్‌లో మాట్లాడుకునేవారు. ప్రస్తుతం సుభాష్ సంగారెడ్డిలో డిగ్రీ చదువుతున్నాడు. కొంత కాలంగా తనను వెళ్లి చేసుకోమంటే సుభాష్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి తప్పించుకొని తిరుగుతున్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గణేష్ తెలిపారు.

విద్యుత్ అక్రమ వినియోగం కేసులో వ్యక్తి అరెస్టు

సంగారెడ్డి టౌన్: అక్రమంగా విద్యుత్‌ను వినియోగించిన కేసులో ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ట్రాన్స్‌కో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ఎన్. శ్యాంప్రసాద్‌రావు తెలిపారు. జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామానికి చెందిన మెతరి నర్సింలు అక్రమంగా విద్యుత్‌ను వినియోగించుకోవడంతో కేసు నమోదు చేసి అడిషనల్ జుడిషియల్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచామని వివరించారు.

మట్కా నిర్వాహకుడిపై కేసు

జహీరాబాద్: కోహీర్ మండలం మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాట్కా నిర్వాహకుడు యాలాల ప్రేమ్‌కుమార్‌పై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు సీఐ సదా నాగరాజు తెలిపారు. గత జూన్‌లో మట్కా నిర్వహిస్తున్న ప్రేమ్‌కుమార్‌పై విచారణ చేపట్టగా ప్రభుత్వం నుంచి చర్యకై అనుమతులు రావడంతో పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేశామన్నారు. మట్కా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

ఎస్‌జీఎఫ్ సెలక్షన్స్ షెడ్యూలు విడుదల

సంగారెడ్డి అర్బన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా క్రీడల షెడ్యూలును విడుదల చేసినట్లు ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 15వ తేదీ వరకు మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించి ఆయా మండలాల జట్లను జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. 18నుంచి 30వ తేదీ వరకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలతోపాటు మిగతా క్రీడలకు జిల్లాస్థాయిలో ఎంపిక చేయాలని సూచించారు. వచ్చే నెల 1నుంచి 15వ తేదీ వరకు ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి వివిధ జట్ల ఎంపికలు నిర్ధేశించిన స్థలాల్లో నిర్వహించబడుతాయని తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హులని పేర్కొన్నారు. నవంబర్‌లో అండర్-14 కరాటే బాలబాలికల జాతీయ పోటీలు, నవంబర్ ఆఖరులో అండర్-14, 17, 19 బాలబాలికలకు కరాటేలో రాష్ట్రస్థాయి పోటీలుంటాయని తెలిపారు. అక్టోబర్‌లో అండర్-17 బాలుర క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీలు జిల్లాలో నిర్వహించబడుతాయని ఆయన పేర్కొన్నారు.

ఇంటర్ ప్రవేశాల గడువు పెంపు

సంగారెడ్డి అర్బన్: ఇంటర్మీడియట్ అడ్మిషన్ల గడువును 10వ తేదీ వరకు పెంచినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కిషన్‌చౌహాన్ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

4న ఉపకార వేతనాలపై సమావేశం

సంగారెడ్డి టౌన్: 4వ తేదీన ఉపకార వేతనాలపై జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలలతో పాటు ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడికల్, పారా మెడికల్, డైట్, బీఈడీ తదితర విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్న ఈ సమావేశానికి ఆయా కళాశాలల ప్రిన్సిపాల్లు విధిగా హాజరు కావాలని సూచించారు. తమ కళాశాలల విద్యార్థుల 2016-17 సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన ఉపకార వేతనాల హార్డ్ కాపీలతో పాటు 2013 నుంచి 2016 సంవత్సరాలకు సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికెట్లను తీసుకు రావాలని కలెక్టర్ సూచించారు.

విద్యను అంగడి సరుకుగా మార్చారు

- ఎన్‌ఎస్‌యూఐ విద్యార్థుల ఆరోపణ
- నేడు నియోజకవర్గంలో విద్యాసంస్థల బంద్


విలేకరులతో మాట్లాడుతున్న కాట శ్రీనివాస్‌గౌడ్

పటాన్‌చెరు: టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులు అనేక అగచాట్లకు గురవుతున్నారని జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు కాట శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఎన్‌ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ నాయకులు బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యావిధానం అమల్లోకి తెస్తామని నమ్మించిన నాయకులు నేడు ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఇంటర్ విద్యను అంగడి సరుకుగా మార్చి పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతూ కోట్లు కొల్లగొడుతున్నారన్నారు. రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత ఏ ఒక్క ప్రైవేటు కార్పొరేట్ సంస్థ మూతపడలేదన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువులు దక్కేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం నిర్వీర్యం చేసిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఏకంగా ప్రభుత్వ బడులను మూసివేస్తున్నా అడిగే వారే లేరన్నారు. ఎన్ఎస్‌యూఐ పటాన్‌చెరు నియోజకవర్గం కన్వీనర్ దీపక్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్, వినయ్‌గౌడ్, ప్రవీణ్, వినోద్, ముజీబ్, వైభవ్, అనిల్‌గౌడ్, అఖిల్, సన్నీ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా టీఆర్ఎస్ విద్యార్థి విభాగం సభ్యత్వాలు చేస్తూ రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. వారు చేయాల్సింది సభ్యత్వ నమోదు కాదని ప్రభుత్వ పెద్దలు విద్యార్థి సమస్యలపై వినతిపత్రాలు ఇస్తే సంతోషిస్తామన్నారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం పటాన్‌చెరు నియోజకవర్గంలో విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చామని వారు తెలిపారు.

ఆసుపత్రులలో దరఖాస్తులకు ఆహ్వానం

సిద్దిపేట కల్చరల్: సిద్దిపేట జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో తాత్కాలిక పద్ధతిన ఔట్ సోర్సింగ్ కింద పనిచేయుటకు ఏంబీబీఎస్ అర్హత కలిగిన వైద్యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ప్రవీణ్‌చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 14 పోస్టులున్నాయని, మహిళా వైద్యులకు ప్రాధాన్యమిస్తామని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులను సిద్దిపేట జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో ఈ నెల 7లోపు సమర్పించాలని ఆయన సూచించారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

చిన్నకోడూరు: ఆర్థిక ఇబ్బందులు తాళలేక మనస్థాపానికి గురైన చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన కొంతం కనకయ్యది(46) నిరుపేద కుటుంబం. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే వాడు. ఉన్న అర ఎకరంలో పత్తి వేశాడు. అప్పులు పెరిగిపోవడం, కుటుంబ పోషణ భారమవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన కనకయ్య, తన ఇంటి వెనుకాలున్న చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆతనికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అశోక్ తెలిపారు.

చేనులో విషగుళికలు తిని నెమలి మృతి


చేనులో మృతిచెందిన నెమలి

సిద్దిపేట అర్బన్: సిద్దిపేట మండలం పొన్నాలలో జాతీయ పక్షి నెమలి విష గుళికలు తిని మృతిచెందింది. పొన్నాల మదిర బట్టరామన్నపల్లిలో ఓ చేనులో పడివున్న నెమలిని గమనించిన అంగన్ వాడీ టీచర్ ఫారెస్టు అధికారులకు సమాచారమివ్వగా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్యాం సుందర్ వచ్చి నెమలిని పరిశీలించి చేనులో చల్లిన విషగుళికలు తినడంవల్లే మరణించి ఉంటుందని చెప్పారు.

40 లీటర్ల నీలి కిరోసిన్ పట్టివేత

మనోహరాబాద్ (తూప్రాన్): తూప్రాన్ మండలం ఇమాంపూర్ నుంచి మంగళవారం రాత్రి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 40లీటర్ల నీలిరంగు కిరోసిన్ డబ్బాలను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మనోహరాబాద్ మండలం రామాయపల్లి శివారులో వాహనాన్ని వెంబడించి పట్టుకున్నారు. అధికారులను చూసిన ఆటో డ్రైవర్ అందులోని డబ్బాలను కిందకు దింపి పారిపోయారు. ఇమాంపూర్ రేషన్ డీలర్ అక్రమంగా నీలి రంగు కిరోసిన్‌ను తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. కిరోసిన్‌ను స్వాధీనం చేసుకొని రామాయపల్లి పంచాయతీ భవనంలో భద్రపరిచినట్లు మనోహరాబాద్ డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాస్ తెలిపారు. రేషన్ డీలర్‌పై చర్య తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.


స్వాధీనం చేసుకున్న నీలి రంగు కిరోసిన్ క్యాన్లు

పాముకాటుతో బాలుడి మృతి


పాముకాటుతో మృతిచెందిన బాలుడు చింటు

సిర్గాపూర్: మండల కేంద్రమైన సిర్గాపూర్ పరిధిలోని సింగార్ బొగుడ తండాకు చెందిన సోనిబాయి, వెంకట్‌ల కుమారుడు చింటు(8) బుధవారం ఉదయం పాటుకాటుతో మృతిచెందాడు. కుటుంబీకులు, తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం చింటు సిర్గాపూర్‌లోని వివేకానంద స్కూల్‌లో చదువుకుంటున్నాడు. రోజూ మాదిరిగానే పాఠశాలకు సిద్ధమై మూత్ర విసర్జన కోసం ఇంటి వెనుకకు వెళ్లగా పాముకాటు వేసిందని, దీంతో ఆసుపత్రికి తరలించే లోపే బాలుడు మృతి చెందాడని తెలిపారు. బాలుడి మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

'డబుల్' స్పీడ్

పటాన్‌చెరులో ఊపందుకున్న భూసేకరణ ప్రక్రియ

నియోజకవర్గంలో వెయ్యి ఇళ్లకు ప్రతిపాదనలు

విలువైన స్థలాల కేటాయింపు

పటాన్‌చెరులో 40, అమీన్‌పూర్‌లో 12 ఎకరాల ఎంపిక

పటాన్‌చెరు: హైదరాబాద్ నగరానికి ఆనుకుని ఉన్న పటాన్‌చెరు నియోజకవర్గంలో 'డబుల్' ఇళ్ల పథకం అమలు ప్రక్రియ వేగం పుంజుకుంది. ఇళ్ల నిర్మాణానికి కావాల్సిన ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియ పూర్తిచేసి మొదటి దశలో వెయ్యి ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధమయింది. పటాన్‌చెరు మండలంలో డబుల్ బెడ్ రూం పథకం అమలుకు ఇప్పటివరకు 7 గ్రామాల్లో 40.05 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించారు. మండల పరిధిలోని రుద్రారం సర్వే నంబర్ 578లో 5ఎకరాలు, లక్డారం సర్వే నంబర్ 738లో 10 ఎకరాలు, ఇస్నాపూర్ సర్వే నంబరు 496లో 4.30 ఎకరాలు, 255లో రెండెకరాలు, చిట్కుల్ సర్వే నంబర్ 329లో 4ఎకరాలు, కర్ధనూర్ 171లో 11.20 ఎకరాలు, పోచారం సర్వే నంబరు 68లో 4ఎకరాల స్థలాన్ని గుర్తించి కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపారు. దీంతో పాటు అమీన్‌పూర్ మండలంలోని బీరంగూడలో సర్వే నంబరు 993లో మల్లికార్జున స్వామి ఆలయం వద్ద 10 ఎకరాలు, కిష్టారెడ్డిపేటలోని సర్వేనంబర్ 12లో రెండెకరాలను గుర్తించి తహసీల్దార్ గిరి కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించారు. సదరు సర్వే నంబరు ఎలాంటి వివాదాలు లేకపోవడం, పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆధీనంలో ఉండడంతో డబుల్ బెడ్ రూం పథకం అమలుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని భావిస్తున్నారు.

'డబుల్' ఇళ్లకు పెరుగుతున్న డిమాండ్

పటాన్‌చెరు, అమీన్‌పూర్ మండలాలు హైదరాబాద్ మహానగరానికి ఆనుకుని ఉండడంతో ఇంటి స్థలాలకు పెద్ద ఎత్తున డిమాండ్ ఉంది. అమీన్‌పూర్, కిష్టారెడ్డిపేట, సుల్తాన్‌పూర్, ఇస్నాపూర్, చిట్కుల్, భానూర్ గ్రామాల్లో సేకరించిన భూముల విలువ మార్కెట్‌లో సుమారు రూ.2 కోట్ల నుంచి రూ.4కోట్లు పలుకుతోంది.

వెయ్యి ఇళ్లకు ప్రతిపాదనలు

మొదటి దశలో వెయ్యి ఇళ్లకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇన్నాళ్ల అడ్డంకిగా ఉన్న భూసేకరణ తొలగిపోవడంతో డబుల్ ఇళ్ల పథకానికి త్వరలో శ్రీకారం చుట్టబోతున్నారని తెలిసింది. కాగా పటాన్‌చెరు, రామచంద్రాపురం పట్టణాల్లో జీహెచ్ఎంసీ పరిధిలోకి వస్తున్నందున అర్హులకు డబుల్ పథకం వర్తింపజేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రెండు పట్టణాల్లో పెద్ద ప్రభుత్వ స్థలం లేకపోవడంతో మండలంలోని కర్దనూర్‌లో 11.20ఎకరాలు, పోచారంలో 4ఎకరాల స్థలాన్ని జీహెచ్ఎంసీకి అప్పగించేందుకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. ప్రభుత్వానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పంపిన ప్రతిపాదనల ప్రకారం రుద్రారం, ఇస్నాపూర్, లక్డారం, భానూర్ గ్రామాలకు వంద చొప్పున 400 ఇళ్లు, చిన్నకంజర్ల, పెద్దకంజర్ల గ్రామాలకు వంద ఇళ్ల చొప్పున ప్రతిపాదనలు పంపారు. ఇక అమీన్‌పూర్ మండలంలోని సుల్తాన్‌పూర్‌కు వంద ఇళ్లు, వడక్‌పల్లికి 50, జిన్నారం మండలంలోని బొల్లారంలో 350 ఇళ్లకు, రామచంద్రాపురం మండలంలోని వెలిమెలలో 100ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

కొల్లూరులో ఇళ్ల స్థలాల పరిశీలన

రామచంద్రాపురం: జీహెచ్ఎంసీ పరిధిలోని రామచంద్రాపురం మండలం కొల్లూరులో బుధవారం కమిషనర్ జనార్దన్‌రెడ్డి ఇళ్ల స్థలాలను పరిశీలించారు. గ్రామంలోని సర్వే నంబరు 203లోని 94 ఎకరాల అసైన్డ్ భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం కమిషనర్ ఆధ్వర్యంలో అధికార బృందం ఓ ప్రైవేటు ఏజెన్సీతో కలిసి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డిలను కమిషనర్ జనార్దన్‌రెడ్డి భూమి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పశువులకు ప్రత్యేక గుర్తింపు

- బార్ కోడ్ నంబరుతో వివరాలు నమోదు
- వాటిని ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నాం
- ఉమ్మడి జిల్లాకు 10వేల నంబర్లు కేటాయింపు
- పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి రాంజీ



విలేకరులతో మాట్లాడుతున్న రాంజీ

జోగిపేట: ఆధార్ మాదిరిగా పశువులకూ బార్ కోడ్ నెంబర్లను కేటాయించనున్నామని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి రాంజీ అన్నారు. బుధవారం జోగిపేటలోని పశు వైద్యశాఖ కార్యాలయంలో గోపాల మిత్రలకు బార్‌కోడ్‌పై ఆయన అవగాహన కల్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో 3.42 లక్షల పాడి పశువులున్నాయన్నారు. ఏటా లక్ష చొప్పున మూడేళ్లలో వాటికి నెంబర్లను కేటాయిస్తామన్నారు. ప్రస్తుతానికి ఉమ్మడి జిల్లాకు కలిపి 10 వేల నెంబర్లు కేటాయించారన్నారు. కాగా, ప్రస్తుతం, పైలట్ ప్రాజెక్టు కింద ఉమ్మడి జిల్లాలోని హత్నూర, నారాయణఖేడ్ మండలాలను ఎంపికైనట్టు చెప్పారు. జిల్లాకు కేటాయించిన 10 వేల నెంబర్లను ఆ రెండు మండలాల్లోని పశువులకు కేటాయిస్తామన్నారు. ఒక పశువుకు ఒక నెంబరును ఇచ్చి, దానికి యజమాని పేరు, చిరునామా, ఆతడి ఫోన్ నెంబరు, పశువు వివరాలు, దాని ఆరోగ్య పరిస్థితి, వయస్సు, రంగు తదితర విషయాలను ఆ నెంబరుతో అనుసంధానించి, కార్డును జారీ చేస్తామన్నారు. ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేస్తామన్నారు. ఏదైనా పశువు చనిపోతే, దానికి కేటాయించిన నంబరు శాశ్వతంగా రద్దయిపోతుందన్నారు. ఒకవేళ సదరు పశువును ఇతరులకు విక్రయిస్తే యజమాని పేరు, అడ్రస్, ఫోన్ నంబరు మారుతాయన్నారు. ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయడంతో సదరు పశువు వివరాలను ఎప్పటికప్పుడు యజమానికి గోపాలమిత్రలు తెలియజేస్తారన్నారు. సమావేశంలో పశువైద్యాధికారి బక్కయ్య, గోపాల మిత్రలు ఆర్జునయ్య, ప్రభు పాల్గొన్నారు.

పరిశ్రమల కాలుష్యంపై విచారణ

- బయటపడిన పరిశ్రమల డొల్లతనం
- వ్యర్థ జలాల అక్రమ నిల్వపై పీసీబీ ఆగ్రహం



హనార్ పరిశ్రమలోని వ్యర్థాలను పరిశీలిస్తున్న పీసీబీ జేసీ రఘు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

హత్నూర: 'విజృంభిస్తున్న కాలుష్య భూతం' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి పీసీబీ అధికారులు స్పందించి క్షేత్రస్థాయి విచారణ చేశారు. బుధవారం హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామ శివారులోని హనార్ ల్యాబ్, అరబిందో ఫార్మ, కోవలెంట్ పరిశ్రమలను పీసీబీ జాయింట్ చీఫ్ రఘు సందర్శించారు. వాటిని ఆనుకుని ఉన్న నాలాను పరిశీలించారు. అదేవిధంగా పరిశ్రమల్లోని ఈటీపీ, ఎంఈ ప్లాంట్లలో ఉత్పత్తయ్యే వ్యర్థ జలాలు, వాటి శుద్ధికి తీసుకుంటున్న చర్యలపై అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో హనార్ పరిశ్రమలో నిల్వ ఉన్న వ్యర్థ జలాలను చూసి పరిశ్రమ ప్రతినిధులపై జేసీ అసహనం వ్యక్తం చేశారు. విషపూరిత వ్యర్థ జలాలను ట్రీట్‌మెంట్ ప్లాంటుకు పంపకుండా నిల్వ చేయడమే మిటంటూ నిలదీశారు. అక్కడి వ్యర్థ జలాలను సేకరించారు. నిబంధనలకు విరుద్ధంగా కాలుష్య జలాలను బయటకు వదిలితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హనార్ పరిశ్రమలో సేకరించిన జలాలను ల్యాబ్‌కు పంపి వచ్చిన రిపోర్టు ఆధారంగా ఆ పరిశ్రమపై చర్యలు తీసుకుంటామన్నారు.

జేసీకి పరిశ్రమలపై స్థానికుల మొర

పరిశ్రమలు వదులుతున్న కాలుష్యంపై అధికారులు విచారణ చేస్తున్నారే కానీ చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు కొందరు రఘు దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ఫిర్యాదు చేసినా నీటి నమూనాలు సేకరించి చేతులు దులుపుకున్నారని వివరించారు. ఫలితంగా పరిశ్రమల వ్యర్థాలను ఇష్టారాజ్యంగా వదులుతూ పరిసరాలను విషతుల్యం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక అలాంటి జరగవని, గట్టి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కాలుష్యాన్ని వదిలే పరిశ్రమలపై చర్యలు తీసుకోవడంలో ఉపేక్షించేది లేదని జాయింట్ చీఫ్ రఘు స్పష్టం చేశారు.

ఎస్.ఇటిక్యాలలో సౌకర్యాలు భేష్

- పాఠశాలను సందర్శించిన డీఈవో విజయకుమారి



చౌటకూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో విజయకుమారి

పుల్‌కల్: ఎస్.ఇటిక్యాల ప్రాథమికోన్నత పాఠశాలలో సౌకర్యాలు బాగున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి సంతృప్తిని వ్యక్తంచేశారు. నీటి సదుపాయం లేకపోవడంతో విద్యార్థులు కలుషిత నీరు తాగుతున్నారంటూ ఓ దినపత్రికలో వచ్చిన కథనంపై ఆమె తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలో సౌకర్యాలు లేవని వచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం ఎంఈవో సంగప్పతో కలిసి పాఠశాలను సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. చేతులు కడుక్కోవడానికి రెండు చోట్ల వేర్వేరుగా తొట్లను ఏర్పాటు చేసిన తీరును గమనించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, వాటి సంరక్షణకు తీసుకున్న చర్యలపై సంతృప్తిని వ్యక్తంచేశారు. పాఠశాలలో ఎక్కడ చూసినా ఆహ్లాదకరమైన చెట్లు, ఇటీవల నాటిన మొక్కలు కనిపించడంతో హెచ్ఎం మోహన్‌రెడ్డిని డీఈవో అభినందించారు. చేతులు కడుక్కోవడానికి సబ్బు, న్యాప్‌కిన్‌లు తదితరాలు ఏర్పాటు చేయడంపై ఆనందం వ్యక్తంచేశారు. పాఠశాలపై ఓ పత్రికలో వచ్చిన వార్తను ఈ సందర్భంగా డీఈవో కొట్టిపారేశారు. అనంతరం లాల్‌సింగ్‌తండా, హన్మానాయక్‌తండా, బొమ్మారెడ్డిగూడెం తండా, పోసానిపల్లి, చౌటకూర్, సరాఫ్‌పల్లి పాఠశాలలను సందర్శించారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరు సంతృప్తినిచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులతో పాఠాలను చదివించారు. ఆమె వెంట కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి ఉన్నారు.

సర్కారు చదువుకే సై!

- ఇంటర్ కళాశాలల్లో పెరిగిన ప్రవేశాలు
- గతేడాది 3,000 మందే చేరారు
- ఈసారి 4,160 మంది చేరిక
- ఉత్తమ ఫలితాల సాధనే కారణం

సంగారెడ్డి అర్బన్: తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వ విద్యకు మంచిరోజులొచ్చాయి. ఉచిత విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యమివ్వడంతో ప్రైవేట్‌కు దీటుగా మెరుగైన ఫలితాలు వస్తున్నాయి. దీంతో ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాలు గణనీయంగా పెరిగాయి. 2017-18 విద్యా సంవత్సరం ప్రభుత్వ కళాశాలల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపారు. గత విద్యా సంవత్సరంలో జిల్లాలో ప్రైవేట్ విద్యా సంస్థల్లో 50శాతం ఉత్తీర్ణత నమోదు కాగా ప్రభుత్వ కళాశాలల్లో 55 శాతంగా నమోదైంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లోనూ మార్పులొచ్చాయి. సర్కారు కాలేజీల్లోనూ మంచి బోధన బాగుందని గుర్తించి, ప్రైవేటుకు నై చెబుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 4,168 మంది విద్యార్థులు చేరారు. గతేడాది 3,100 మంది మొదటి సంవత్సరంలో చేరితే ఈసారి అదనంగా వేయి మంది విద్యార్థులు చేరడం విశేషం.

సర్కారు విద్యకు పెద్దపీట

విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. బోధనలో ఎక్కడా రాజీపడకుండా ఇంటర్మీడియట్ బోర్డు పకడ్బందీగా ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తున్నది. ఇటీవల అన్ని కళాశాలలకు శాశ్వత ప్రిన్సిపాళ్లతో పాటు ఖాళీగా ఉన్న అధ్యాపక స్థానాల్లో 64 మంది గెస్ట్ ఫ్యాకల్టీతో భర్తీ చేసింది. అంతేకాకుండా విద్యార్థుల ప్రవేశానంతరం వెంటనే ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంతోపాటు ప్రతి కళాశాలలో సీసీ కెమెరాల నిఘాను ఏర్పాటు చేసింది. దుమ్మాలకు చెక్ పెట్టేందుకు అటు విద్యార్థులు, అధ్యాపకుల హాజరును బయోమెట్రిక్ ద్వారా పర్యవేక్షిస్తోంది. జిల్లాలోని 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నాణ్యమైన బోధన అందించేందుకు ఆస్కారం ఏర్పడింది. ఈ క్రమంలో ఉత్తమ ఫలితాలు వస్తుండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సర్కారు కళాశాలల వైపే వైపు మొగ్గు చూపుతున్నారు.

గతేడాదితో పోలిస్తే...

గతేడాదితో పోలిస్తే ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 20 శాతం మంది విద్యార్థులు అధికంగా ప్రవేశం పొందారు. గతేడాది ఉమ్మడి మెదక్ జిల్లాలో మొత్తం 13,232 మంది విద్యార్థులు ప్రవేశం పొందితే, ఒక్క సంగారెడ్డి జిల్లాలో ఈసారి 4,168 మంది విద్యార్థులు చేరడం గమనార్హం. ప్రభుత్వం ఉచిత కేజీ టూ పీజీ విద్యలో భాగంగా విద్యకు సర్కారు ప్రాధాన్యమిస్తున్నది. దీంతో ప్రైవేట్ కళాశాలల్లో చేరే వారి సంఖ్య తగ్గింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ విద్యను ఢీ కొట్టే సత్తా ప్రైవేట్ కళాశాలలకు ఉండకపోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వ విద్యపై నమ్మకం పెరిగింది



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పిస్తున్నాం. అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమించాం. విద్యార్థులు ప్రైవేట్ ప్రలోభాలకు గురికాకుండా ఇంటర్ బోర్డు అన్ని చర్యలు తీసుకుంటున్నది. ఈ తరుణంలో ప్రభుత్వ విద్యపై విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు నమ్మకం పెరిగింది. ఈనెల 10వరకు అడ్మిషన్ల ప్రక్రియ గడువు పొడిగించిన నేపథ్యంలో మరికొంత మంది విద్యార్థులు చేరే అవకాశముంది.

- కిషన్‌చవాన్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

మాఫీ వడ్డీ ఇంకెప్పుడో!

- స్వయం సహాయక సంఘాలకు రూ.70 కోట్ల బకాయిలు
- ఏడాది నుంచి పట్టించుకోని ప్రభుత్వం
- నిధులొస్తే ఖాతాల్లో జమచేస్తాం: అధికారులు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి) స్వయం సహాయ సంఘాల మహిళల ఆర్థికాభ్యున్నతికి వడ్డీలేని రుణాలు ఇస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం ఏళ్ల గడిచినా 70 కోట్ల బకాయిలను విడుదల చేయలేదు. తమకు రావల్సిన ఈ డబ్బు కోసం అధికారులను ఎన్నిమార్లు అడిగినా సరైన సమాధానం ఇవ్వడం లేదని పలు సంఘాల మహిళలు వాపోతున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలవగానే ఖాతాల్లో జమచేస్తామని అధికారులు పేర్కొంటున్నారు. సంగారెడ్డి జిల్లాలో 21,309 స్వయం సహాయ సంఘాలుండగా, 2,32,115 మంది సభ్యులున్నారు. వీరికి విడతల వారీగా స్త్రీ నిధి నుంచి బ్యాంక్ లింకేజీ స్కీమ్‌ల ద్వారా రుణాలు ఇప్పిస్తున్న ప్రభుత్వం వడ్డీ నిధులను మాత్రం విడుదల చేయడం లేదు. దీంతో మహిళా సంఘాలు తీవ్ర అసంతృప్తి, ఆవేదనను వ్యక్తం చేస్తున్నాయి. స్వయం సహాయ సంఘాల మహిళలను ఆర్థికంగా అభివృద్ధిలోకి తెచ్చేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఏటా కొన్ని సంఘాలను ఎంపిక చేసి, ఆర్థిక సహాయం ఇప్పిస్తుంది. ఇందుకు ఆయా సంఘాల పనితీరు, పొదుపుచేసే విధానం, గతంలో తీసుకున్న రుణాలను సక్రమంగా వినియోగించుకోవడం, సకాలంలో తిరిగి బ్యాంకులకు చెల్లించడం వంటి అంశాలను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పరిగణలోకి తీసుకుంటుంది. సంఘాలకు విడుదలైన ఆర్థిక సహాయాన్ని ఆయా సంఘాల మహిళలు సొంత అవసరాలకు, చీరెల విక్రయం, కిరాణషాపు తదితర చిన్న చిన్న వ్యాపారాలను నిర్వహించుకుని, లాభపడుతున్నారు. స్త్రీ నిధి నుంచి బ్యాంక్ లింకేజీ పథకం ద్వారా తీసుకున్న రుణాలను సంఘాల మహిళలు వడ్డీతో సహా సకాలంలో చెల్లిస్తున్నారు. అలా చెల్లించిన వారికి వడ్డీ డబ్బును ప్రభుత్వం మంజూరు చేసి వారి ఖాతాల్లో జమచేస్తుంది. అయితే ఈ రకంగా చెల్లించాల్సిన 69 కోట్ల 87 లక్షల రూపాయలను ప్రభుత్వం ఏళ్ల గడుస్తున్నా విడుదల చేయకపోవడం విమర్శలకు తావిస్తున్నది.

స్త్రీ నిధి ద్వారా...

ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్త్రీ నిధి బ్యాంక్ ద్వారా మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాలకు సంబంధించి 4 కోట్ల 14 లక్షల రూపాయలను విడుదల చేయలేదు. 2016-17 సంవత్సరంలో జిల్లాలోని 8,778 స్వయం సహాయ సంఘాలకు 64 కోట్ల 29 లక్షల రూపాయల రుణాలను స్త్రీ నిధి బ్యాంక్ చెల్లించింది. రుణాలు తీసుకున్న సంఘాల మహిళలు తిరిగి వడ్డీతో సహా అసలును చెల్లించారు. స్త్రీ నిధి బ్యాంకుకు ఆయా సంఘాలు చెల్లించిన వడ్డీ డబ్బు 4 కోట్ల 14 లక్షల రూపాయలను ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా ప్రస్తుత 2017-18 ఆర్థిక సంవత్సరంలో స్త్రీ నిధి బ్యాంక్ మహిళా సంఘాలకు 82కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నది. ఇప్పటివరకు 1,618 సంఘాల్లోని 6,028 మహిళలకు 15 కోట్ల 29 లక్షల రూపాయల రుణాలను స్త్రీ నిధి బ్యాంక్ అందజేసింది.

బ్యాంక్ లింకేజీ స్కీం ద్వారా...

బ్యాంక్ లింకేజీ స్కీం ద్వారా జిల్లాలోని సంఘాల మహిళలకు వివిధ బ్యాంకులు రుణాలు అందజేస్తున్నాయి. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులే చొరవ తీసుకుని, ఎంపిక చేసిన స్వయం సహాయ సంఘాల మహిళలకు వివిధ బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పిస్తాయి. రుణాలను పొందిన సంఘాలు వడ్డీతో కలుపుకుని అసలును వాయిదాల ప్రకారం బ్యాంకులకు చెల్లిస్తున్నాయి. నిర్ణీత వ్యవధిలో వడ్డీతో సహా అసలును చెల్లించిన సంఘాలకు వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసి వెనక్కి ఇస్తున్నది. అయితే ఈ వడ్డీ డబ్బులను ప్రభుత్వం రెగ్యులర్‌గా విడుదల చేయడంలేదు. 2016-17 ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి నాటికి విడుదల చేయాల్సిన 36 కోట్ల 64 లక్షల రూపాయల వడ్డీ డబ్బులను చెల్లించలేదు. ఈ డబ్బు కోసం స్వయం సహాయ సంఘాల మహిళలు ఏళ్ల తరబడి ఎదురు చూడాల్సి వస్తున్నది.

ప్రతి ఏటా బకాయిలే

వడ్డీ లేని రుణాల పథకం కింద చెల్లించాల్సిన డబ్బును ప్రభుత్వం సక్రమంగా చెల్లించడం లేదు. ఏటా ఎంతో కొంత డబ్బును బకాయిలుగా ఉంచుతున్నది. 2012-13లో 15 కోట్ల 99 లక్షలకుగాను 13 కోట్ల 33 లక్షల రూపాయలే విడుదల చేసింది. ఆ సంవత్సరంలో 2 కోట్ల 66 లక్షల రూపాయలు బకాయిలుగా ఉండిపోయాయి. 2013-14లో 24 కోట్ల 27 లక్షల రూపాయలకుగానూ 24 కోట్ల 25 లక్షల రూపాయలను చెల్లించడంతో 2 లక్షల రూపాయల బకాయిపడింది. 2014-15లో 28 కోట్ల 27 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉండగా 28 కోట్ల 21 లక్షల రూపాయలను ఇచ్చింది. దాంతో 5లక్షల రూపాయలు బకాయిగా ఉండిపోయింది. ఉమ్మడి రాష్ట్రంలో ఇలా జరిగినా ప్రత్యేక రాష్ట్రం వచ్చాక కూడా అదే విధానాన్ని అనుసరించడం విమర్శలకు తావిస్తున్నది. 2015-16లో 32 కోట్ల 30 లక్షల రూపాయలు విడుదల చేయాల్సి ఉండగా, కేవలం 6 కోట్ల 6 లక్షల రూపాయలనే ప్రభుత్వం విడుదల చేసింది. దాంతో 26కోట్ల 24 లక్షల రూపాయలు బకాయిలుగా మిగిలాయి. పాత బకాయిలను కలుపుకుని 2016-17లో 36కోట్ల 64 లక్షల రూపాయలను విడుదల చేయాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడం గమనార్హం.

దూకి సచ్చిపోతా...

- టవర్ ఎక్కి కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగి హల్‌చల్
- విధుల్లోకి తీసుకుని రెగ్యులర్ చేయాలని డిమాండ్
- ఆరు గంటల పాటు గుమ్మడిదలలో ఉత్కంఠ
- ట్రాన్స్ కో ఎస్ఈ హామీతో దిగొచ్చిన సురేందర్‌రెడ్డి
- ఊపిరి పీల్చుకొన్న గ్రామస్థులు, అధికారులు


టవరు దిగొచ్చిన సురేందర్‌రెడ్డి

గుమ్మడిదల: తనను విధుల్లోకి తీసుకోకపోతే దూకి చచ్చిపోతానని గుమ్మడిదల గ్రామానికి చెందిన కాంట్రాక్టు కార్మికుడు పడమటి సురేందర్‌రెడ్డి టవర్ ఎక్కి ఆందోళనకు దిగాడు. బుధవారం గుమ్మడిదల గ్రామంలో ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. దాదాపు 6 గంటల పాటు ఉత్కంఠ రేపింది. గుమ్మడిదలకు చెందిన కాంట్రాక్టు కార్మికుడు కొన్నేళ్ల నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్నారు. అయితే విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదంలో చేయి పోగొట్టుకున్నాడు. దీంతో రెండేళ్ల నుంచి ఖాళీగా ఉంటున్నాడు. ఉపాధి లేక పూట గడవడంలేదని ఆవేదనకు గురయ్యాడు. అయితే తనను డ్యూటీలోకి తీసుకుని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉదయం 6గంటల ప్రాంతంలో సబ్‌స్టేషన్‌లోని టవర్ ఎక్కాడు. విషయం తెలుసుకొన్న అధికారులు, గ్రామస్థులు టవర్ దిగాలని, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ సురేందర్‌రెడ్డి వినలేదు. దాదాపు ఆరు గంటల పాటు ఉత్కంఠగా సాగింది. జిన్నారం సీఐ వెంకటేశ్, ఎస్ఐ ప్రశాంత్, తహసీల్దార్ గోపాల్, ట్రాన్స్‌కో ఏడీఏ శ్రీనివాస్, ఏఈ నాగరాజు, వివిధ పార్టీల నాయకులు సంఘటన అక్కడికి చేరుకుని అతడిని దించేందుకు యత్నించారు. చివరకు అధికారులు ట్రాన్స్‌కో ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడి విషయం వివరించారు. ఈ రోజు నుంచి విధుల్లోకి తీసుకుని రెగ్యులరైజ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆరుగంటల ఉత్కంఠతకు తెరపడింది. దీంతో నాయకులు, గ్రామస్థులు పీల్చుకున్నారు.

నేడు జిల్లాలో మంత్రి హరీశ్ పర్యటన

సంగారెడ్డి టౌన్: జిల్లాలో గురువారం నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పర్యటించనున్నారు. ఉదయం 9గంటలకు సంగారెడ్డిలోని పాత బస్టాండ్ సమీపంలోని జడ్పీ ఉన్నత పాఠశాల(బాలికల)లో విద్యార్థులకు షూ పంపిణీ చేయనున్నారు. 10గంటలకు పట్టణంలోని బైపాస్ రోడ్డులోని పాత డీఆర్డీఏ కార్యాలయంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గుడుంబా నియంత్రణపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నారు. అనంతరం కోహీర్, జహీరాబాద్ మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు హరీశ్‌రావు శంకుస్థాపన చేయనున్నారు.

ఇన్‌చార్జి డీటీసీగా వెంకటరమణ



కంది: డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డీటీసీ)గా వెంకటరమణ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి డీటీసీ రమేశ్ పదోన్నతిపై హైదరాబాద్‌కు వెళ్లారు. దీంతో సంగారెడ్డి ఆర్టీవో వెంకటరమణను ఇన్‌చార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణకు ఎంవీఐలు, సిబ్బంది పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పారదర్శకంగా చేపపిల్లల విడుదల

మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సంగారెడ్డి టౌన్: చేపపిల్లల విడుదల కార్యక్రమం పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. సచివాలయం నుంచి బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో చేపపిల్లల విడుదల, ఎన్‌సీడీసీ పథకాలపై అవగాహన సదస్సుల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేప పిల్లల సైజు, సంఖ్య, నాణ్యత, ఆరోగ్యం, తదితర విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. చేప పిల్లలను ఉదయం 7గంటల నుంచి 11 గంటల మధ్య చెరువుల్లో వదలాలన్నారు. ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో మత్స్య సహకార సంఘాల సభ్యులకు చేపపిల్లల విడుదల, ఎన్‌సీడీసీ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. సంగారెడ్డి నుంచి జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నెల 2వ వారంలో మత్స్య సహకార సంఘాల సభ్యులకు చేప పిల్లల విడుదల, ఎన్‌సీడీసీ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సంగారెడ్డి నుంచి జిల్లా మత్స్యశాఖ అధికారి సుజాత, అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్ రావు, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ లయాక్ మోహిద్దీన్ పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అధికారులు

12 గంటల కరెంటే చాలు

- ట్రాన్స్‌కో ఏడీఏకు అఖిల పక్ష నాయకులు, రైతుల విన్నపం
- బోర్లల్లో నీరు లేక మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన
- నీరు లేనప్పుడు కరెంటిచ్చి ఏం లాభమని ప్రశ్న

గుమ్మడిదల: 24గంటలు కరెంట్‌తో బోర్లలో నీరు లేక మోటార్లు కాలిపోతున్నాయని, 12గంటలు చాలంటూ గుమ్మడిదల, కానుకుంట రైతులు అఖిల పక్ష నాయకులు కలిసి ట్రాన్స్‌కో ఏడీఏకు విన్నవించారు. బుధవారం గుమ్మడిదల విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయంలో ట్రాన్స్‌కో ఏడీఏ శ్రీనివాస్ గుమ్మడిదల, కానుకుంట గ్రామ రైతులు, అఖిల పక్ష నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. కొంతకాలంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో వ్యవసాయానికి 24గంటల కరెంట్ సరఫరా అవుతోంది. 24గంటలు కరెంట్‌తో బోర్లలో నీరు అందరూ తోడేయడంతో మళ్లీ ఊరడం లేదని, మోటార్లు కాలిపోతున్నాయని రైతులు వివరించారు. నీళ్లు లేనప్పుడు 24గంటలు కరెంట్ ఇచ్చినా ఏం లాభమని వారు ప్రశ్నించారు. ఇప్పటికే కానుకుంటలో 18 బోరు మోటార్లు కాలిపోయినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఏడీఏ శ్రీనివాస్ విషయం ఉన్నతాధికారులకు వివరిస్తానని ఏడీఏ తెలిపారు. కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు గోవర్ధన్‌రెడ్డి, కుమార్‌గౌడ్, దేవేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, వాసుదేవరెడ్డి, నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ తులసీదాస్, నర్సింగ్‌రావు, యాదిగిరి, ప్రదీప్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, దత్తు, శంకర్ పాల్గొన్నారు.


ఏడీఏకు వినతిపత్రం ఇస్తున్న అఖిలపక్ష నాయకులు

మానవ మనుగడకు చెట్లే ఆధారం : డీఎఫ్‌వో


మొక్కలను పరిశీలిస్తున్న డీఎఫ్‌వో వెంకటేశ్వర్లు

కోహీర్: రాబోయే తరంలో మానవ మనుగడకే చెట్లే ఆధారమవుతాయని జిల్లా అటవీ శాఖ అధికారి (డీఎఫ్‌వో) వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని పైడిగుమ్మల్ గ్రామంలోని నర్సరీని పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం రోజురోజుకు కాలుష్యం పెరుగుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యాన్ని నివారించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటాలన్నారు. చెట్లు అంతరించిపోతుండడంతో సరైన వర్షాలు కురియక మానవాళికి అనేక రకాలుగా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. చెట్లు నాటినపుడే కాలుష్యం తగ్గుతుందని ఆయన వివరించారు. వర్షాలు సమృద్ధిగా కురియాలంటే చెట్లను తప్పనిసరి నాటాలన్నారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలను నాటే వరకు ఎండిపోకుండా నిర్వాహకులు కాపాడాలన్నారు. ప్రస్తుతం వర్షాలు లేనందున ఇప్పటివరకు నాటిన మొక్కలను కాపాడేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎఫ్ఆర్‌వో విజయరాణి, సిబ్బంది మజింత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

పటాన్‌చెరు
- ఎస్ఎస్‌వీ — నిన్నుకోరి
- రుక్మిణి — ఫిదా

రామచంద్రాపురం
- సంగీత — ఫిదా
- జ్యోతి — ఫిదా

సదాశివపేట
- జ్యోతి — ఫిదా
- మహేశ్వరి — గౌతమ్‌నంద

బొల్లారం
- జ్యోతి — గౌతమ్‌నంద

సంగారెడ్డి
- నటరాజ్ — గౌతమ్‌నంద
- రుక్మిణి — ఫిదా
- సితార — నిన్నుకోరి

జోగిపేట
- శ్రీవెంకటేశ్వర — ఫిదా

పట్టణాభివృద్ధికి 'భెల్' సహకరించాలి

- **ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి**

రామచంద్రాపురం: పట్టణాభివృద్ధికి బీహెచ్ఈఎల్(భెల్) యాజమాన్యం సహకరించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి కోరారు. బుధవారం భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ) బాలకృష్ణన్‌తో కలిసి రామచంద్రాపురం పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. బీహెచ్ఈఎల్ పోలీస్ క్వార్టర్స్ ప్రహరీ రోడ్డు విస్తరణ కోసం తొలగించిన అనంతరం దానిని పునర్నిర్మించలేదని వెంటనే పునర్నిర్మించాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఈడీని బాలకృష్ణన్‌ను కోరారు. హెచ్ఐజీ కాలనీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న ప్రహరీని తొలగించి అక్కడి గేట్‌ను పునరుద్ధరించాలన్నారు. అనంతరం రాయసముద్రం చెరువును పరిశీలించారు. చెరువులోని గుర్రపుడెక్క తొలగింపునకు సహకరించాలని ఈడీని కోరారు. టౌన్‌షిప్ డ్రైనేజీ నీరు చెరువులోకి చేరకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. రాయసముద్రం చెరువును మినీట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దడంలో భెల్ యాజమాన్యం భాగస్వాములు కావాలని వారు కోరారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రతిపాదనలకు భెల్ ఈడీ సానుకూలంగా స్పందించారు. తన పరిధిలోని పనులను వెంటనే చేపట్టడానికి చర్యలు తీసుకుంటూ... ఇతర పనుల నిర్వహణ కోసం భెల్ కార్పొరేట్‌కు లేఖ రాస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అంజయ్యయాదవ్, భెల్ జీఎం ఉదయ్‌కుమార్, వార్డు కమిటీ సభ్యులు మోహన్‌రెడ్డి, శ్రీపతి, సాయికుమార్, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, ఇరిగేషన్ డీఈ యాదగిరి, ఏఈ శేషగిరి, టీఆర్ఎస్ నాయకులు డోకూరి రామ్మోహన్‌రెడ్డి, పరమేష్‌యాదవ్, కృష్ణకాంత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

రూ.49 లక్షలతో రోడ్డు నిర్మాణం

అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి కోరారు. పట్టణంలోని బీరంగూడ కమాన్ నుంచి మల్లికార్జున ఫంక్షన్‌హాల్ వరకు రూ.49లక్షలతో చేపడుతున్న బీటీ రోడ్డు పనులను బుధవారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రోడ్డు ఇరుకుగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఇక్కడి కూరగాయాలు, పండ్ల దుకాణాలను మరో చోటికి తరలించి రోడ్డును విస్తరిస్తూ పనులు చేపడుతున్నామన్నారు. రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలని కోరారు.


భెల్ ఈడీతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ


వావిలాలలో నోటుబుక్స్‌ను అందజేస్తున్న కాటా శ్రీనివాస్‌గౌడ్

విద్యార్థులకు చేయూతనివ్వాలి

- **జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటా శ్రీనివాస్‌గౌడ్**

జిన్నారం: విద్యారంగానికి చేయూతనిచ్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటా శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని వావిలాల, కొర్లకుంట, సోలక్‌పల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 3వేల మంది విద్యార్థులకు శ్రీనివాస్‌గౌడ్ నోటుబుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సహకారం అందించాలన్నారు. పాఠశాలలు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి తమవంతు సహాయం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు రవీందర్, రాములునాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు అనిల్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, ఎంపీటీసీ హరికశంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జోగిపేటలో యాంటీ ర్యాగింగ్‌పై సెమినార్


సెమినార్‌లో ప్రసంగిస్తున్న ఏఎస్ఐ కిష్టయ్య

జోగిపేట: జోగిపేట పట్టణంలోని సీఆర్ఎన్ స్మారక మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ర్యాగింగ్ వ్యతిరేక సదస్సును నిర్వహించారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నరేశ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో ఏఎస్ఐ కిష్టయ్య మాట్లాడుతూ ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నరేశ్ మాట్లాడుతూ తోటి విద్యార్థులను ర్యాగింగ్ పేరిట ఇబ్బందులకు గురిచేయడం శారీరకంగా, మానసికంగా హింసించడం నేరమన్నారు. కార్యక్రమంలో సీపీఐ డివిజన్ కార్యదర్శి నర్సింహులు, నాయకులు బుచ్చయ్య, సందీప్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వీరారెడ్డిపల్లిని పంచాయతీగా ఏర్పాటు చేయాలని వినతి

గుమ్మడిదల: కానుకుంట గ్రామపంచాయతీ పరిధిలోని వీరారెడ్డిపల్లిని పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ టీఆర్ఎస్ నాయకులు తహసీల్దార్ గోపాల్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నూతన పంచాయతీలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో వీరారెడ్డిపల్లిని పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయం జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటుకు కృషి చేయాలని తహసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తులసీదాస్, నారాయణరెడ్డి, దేవేందర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, సందీప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిక

జిన్నారం: గ్రామాల్లో అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ప్రభుత్వ పాలన కొనసాగుతోందని మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం ఖాజీపల్లికి చెందిన నాయకులు శ్రవణ్‌కుమార్ తన అనుచరులతో ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడేళ్ల కేసీఆర్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. కాగా గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన శ్రవణ్ కుమార్, మరో 20 మంది కార్యకర్తలకు పార్టీ కండువాలు వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మంతరెడ్డి, నాయకులు చంద్రారెడ్డి, బాల్‌రెడ్డి, గద్దె నర్సింలు, మైలారం భీమా, అశోక్, సత్యనారాయణ, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


టీఆర్ఎస్‌లో చేరుతున్న ఖాజిపల్లి గ్రామ నేతలు

నందీశ్వర్‌గౌడ్ కాంగ్రెస్‌ను విమర్శించడం తగదు

- **కాంగ్రెస్ కానుకుంట నాయకులు**

గుమ్మడిదల: పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు నందీశ్వర్‌గౌడ్ కాంగ్రెస్‌ను విమర్శించడం తగదని కాంగ్రెస్ కానుకుంట నాయకులు ఇప్ప నారాయణరెడ్డి, నక్క రవీందర్‌గౌడ్, ఎంపీటీసీ శంకర్, యాదగిరి, భిక్షపతి అన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కానుకుంటలో టీడీపీకి చెందిన కార్యకర్తలు బీజేపీలో చేరిక కార్యక్రమంలో భాగంగా కానుకుంటకు వచ్చిన నందీశ్వర్‌గౌడ్ కాంగ్రెస్‌ను విమర్శించడాన్ని వారు ఖండించారు. కాంగ్రెస్ వల్ల ఎదిగి పార్టీపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ఇకనైనా విమర్శలు మానుకోవాలని హితవు పలికారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లకు స్థల పరిశీలన


పరిశీలిస్తున్న తహసీల్దార్, ఏఎంసీ చైర్మన్

జోగిపేట: అందోలు- జోగిపేట నగరపంచాయతీ పరిధిలో ప్రభుత్వం నిర్మించనున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బాబూమోహన్ ఆదేశాల మేరకు బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు స్థలాన్ని పరిశీలించారు. ఏఎంసీ చైర్మన్ నాగభూషణం, తహసీల్దార్ నాగేశ్వర్‌రావు జోగిపేటలోని 208, 209, 211 సర్వేనెంబర్ల పరిధిలోని 6.31 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. స్థలం ఇళ్ల నిర్మాణానికి అనువుగా ఉండడంతోపాటు, ఆ భూమి పక్కనుంచే బైపాస్ రోడ్డు ఉండడంతో అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్యే భావించారు. ఈ మేరకు ఆస్థలాన్ని పరిశీలించామని నాగభూషణం, తహసీల్దార్ నాగేశ్వర్‌రావును ఆదేశించారు. ఈమేరకు వారు బుధవారం ఆస్థలాన్ని పరిశలించి ఎమ్మెల్యే అభిప్రాయంతో ఏకీభవించారు. దీంతో పాటు అందోలు పట్టణంలోని గూడెం ప్రాంతంలోని 763 సర్వేనెంబరులోని 2.20 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా వారు పరిశీలించారు. అక్కడ అందోలు పట్టణంలోని పేదలకు నిళ్లను కేటాయించనున్నారు. కాగా ఈ నివేదికను పంచాయతీరాజ్ అధికారులకు అందజేయనున్నామని తహసీల్దార్ నాగేశ్వర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు మన్‌సాన్‌పల్లి మల్లికార్జున్ గుప్త, విఠల్, టీఆర్ఎస్ నగర పంచాయతీ శాఖాధ్యక్షుడు చాపల వెంకటేశం, యువత విభాగం అధ్యక్షుడు రవీంద్రగౌడ్ పాల్గొన్నారు.

దళిత నిరుద్యోగ యువతకు సబ్సిడీ రుణాలు

రామచంద్రాపురం: దళిత నిరుద్యోగ యువతకు 2017-2018 సంవత్సరానికి గాను ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందిస్తుందని రామచంద్రాపురం ఎంపీ డీవో సుధీర్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 49 యూనిట్లకు గాను రూ.82 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఇందులో మూడు కేటగిరిలున్నాయన్నారు. మొదటి కేటగిరిలో 80శాతం, రెండో కేటగిరిలో 70 శాతం, మూడో కేటగిరిలో 60 శాతం సబ్సిడీ ఉందన్నారు. 15లోగా ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

జిన్నారం: ఉమ్మడి జిన్నారం మండలంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో సుధీర్ తెలిపారు. ఆయన బుధవారం జిన్నారంలో మాట్లాడుతూ ఉమ్మడి మండలంలోని ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఆదాయ, కుల ధ్రువీకరణ, దరఖాస్తు పత్రాలను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

మీజిల్స్, రుబెల్లాపై అవగాహన

జిన్నారం: ప్రాణాంతక వ్యాధులైన మీజిల్స్, రుబెల్లాపై బొల్లారం మోడల్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో బొల్లారం పీహెచ్‌సీ డాక్టర్ శ్రీవాణి, ఎంపీహెచ్‌వో చంద్రశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ పాల్గొన్నారు. 17 తేదీ నుంచి విద్యార్థులకు వ్యాధి నివారణ టీకాలు వేస్తామని వారు తెలిపారు.

'2013 భూచట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి'

రామచంద్రాపురం: కొల్లూరు రైతుల నుంచి ప్రభుత్వం సేకరిస్తున్న భూమికి నష్టపరిహారాన్ని 2013 భూచట్టం ప్రకారం చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటరాజ్యం డిమాండ్ చేశారు. ఈ విషయమై వెంకటరాజ్యం బుధవారం డిప్యూటీ తహసీల్దార్ గంగాధర్‌కు వినతిపత్రం సమర్పించారు.

రెవెన్యూ సర్వేకు ప్రజాదరణ

- చివరి దశలో రెవెన్యూ ఎర్రర్ ఫ్రీ విలేజ్
- మండలంలో మిగిలింది మూడు గ్రామాలే

కంది: రెవెన్యూ సమస్యలు లేని గ్రామాల కోసం చేపడుతున్న సర్వే ప్రజాదరణ పొందుతున్నది. రెవెన్యూ ఎర్రర్ ఫ్రీ విలేజ్ పేరుతో కలెక్టర్ మాణిక్యరాజ్‌కన్నన్ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన రెవెన్యూ సర్వే భేషుగ్గా సాగుతోంది. గ్రామ స్థాయిలో నిర్వహించే ఈ సర్వేలో వీఆర్వోలు ఇంటింటికి తిరిగి రికార్డుల పరిశీలన, సవరణలు, ధ్రువీకరణ వంటి నివేదికలు రూపొందించి వాటిని ఆన్‌లైన్‌లో పొందుపర్చాల్సి ఉంటుంది. గ్రామాల్లో సమస్యలు లేని రెవెన్యూ రికార్డుల కోసం చేపట్టిన ఈ సర్వే కంది మండలంలో దాదాపుగా పూర్తయింది. మండలంలో మొత్తం 17గ్రామాలు ఉండగా 14 గ్రామాల్లో సర్వే



వివరాలు సేకరిస్తున్న వీఆర్వో శ్రీనివాస్

పూర్తయింది. ఇందులో డబుల్ ఖాతాలు, పేర్ల సవరణలు, పాస్‌బుక్‌లో సర్వేనెంబర్ ఉండి ఆన్‌లైన్‌లో లేనివి. భూ విస్తీర్ణం వాటి సవరణలు తదితర అంశాలు పరిశీలిస్తున్నారు. ఇదిలా ఉంటే కోర్టు పరిధిలోని సమస్యలను ఈ సర్వేలో పరిగణనలోకి తీసుకోవడం లేదని రెవెన్యూ అధికారులు వెల్లడించారు.

ఎర్ధనూర్‌లో

ఈ సర్వే ప్రస్తుతం మండలంలోని ఎర్ధనూర్ గ్రామంలో నిర్వహిస్తున్నారు. గ్రామ పరిధిలో ఇప్పలగడ్డ తండా, ఎర్ధనూర్ తండాలున్నాయి. వెయ్యి నూటపదిహేను (1115) ఖాతాలుండగా, ఇప్పటివరకు 350ఖాతాలు పూర్తయ్యాయి. వీటిలో 48 పౌతీలు పంచినట్టు గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాస్ తెలిపారు. రోజుకు 30 నుంచి 35 ఖాతాలను సర్వే చేస్తున్నామని, మరో ఇద్దరు సహాయకులు ఉంటే నిర్దేశించిన సమయంలోపే పూర్తి చేసే వారమన్నారు. అయితే ఈ సర్వే నిర్వాహణకు కలెక్టర్ మరో 2 నెలలు గడువిచ్చినట్టు తెలిసింది.

ఇంటి వద్దకే పాలన



గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ చేపట్టిన ఇంటింటి సర్వే ఎంతో ప్రయోజనం కలగనుంది. రోజుల తరబడి రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరగలేక విసిగిపోయాం. మా ఇంటికి వీఆర్వోలు వచ్చి తప్పులను సవరించడంతో మాకు భారం తగ్గింది.

\- నర్సింలు, రైతు

వీఆర్‌వోల పనితీరు భేష్



భూముల రికార్డుల్లోని తప్పులను సరి చేసేందుకు జిల్లాలో చేపట్టిన రెవెన్యూ సర్వేలో వీఆర్‌వోల పనితీరు భేషుగ్గా ఉంది. మేము ఆరుగురం అన్నదమ్ములము, మా తల్లి చనిపోవడంతో ఎకరా 24గుంటల భూమిని మేమందరం పౌతీ చేయించుకున్నాము.

\- బ్రహ్మచారి, రైతు

రిజిస్ట్రార్ డాక్యుమెంట్ చేశారు



రికార్డుల్లోని మా భూముల వివరాల్లో చిన్న చిన్న తప్పులు పరిష్కారమయ్యాయి. నా ఎడున్నర గుంటల భూమిని రిజిస్ట్రార్ డాక్యుమెంట్ చేశారు. ఇంటి వద్దనే ఇలాంటి సమస్యలు పరిష్కారం అవుతుంటే ఆనందంగా ఉన్నది.

\- తెనుగు నర్సింలు, రైతు

'పెంచిన వేతనాలు చెల్లించాలి'

సంగారెడ్డి అర్బన్: ఆశాలకు పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య డిమాండ్ చేశారు. కలెక్టర్‌కు ఈ విషయమై ఆయన వినతిపత్రం సమర్పించి మాట్లాడారు. ప్రభుత్వం ఆశాల వేతనం రూ. 6వేలు పెంచి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు చెల్లించలేదని ఆరోపించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆశావర్కర్లకు రూ.21 వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యశోద, స్వాతి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

వర్షాల కోసం ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న స్థానికులు

హత్నూర: హత్నూరలోని కట్టమైసమ్మ ఆలయంలో స్థానికులు వర్షాల కోసం ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వికలాంగులకు వైద్య పరీక్షలు

పెద్దశంకరంపేట: పెద్దశంకరంపేట మండల వనరుల కేంద్రం ఆవరణలో వికలాంగ విద్యార్థులకు బుధవారం ఫిజియోథెరపిస్టు వైద్యురాలు శ్రావణి వైద్యపరీక్షలను నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోని వికలాంగ విద్యార్థులకు ప్రతి వారం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

'కేంద్రం పేదల ప్రభుత్వం కాదు పెద్దల ప్రభుత్వం'

సదాశివపేట రూరల్: కేంద్ర ప్రభుత్వం పేదల పక్షాన కాకుండా పెద్దలకు (కార్పొరేట్ శక్తులు) ఊడిగం చేస్తున్నదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తాజోద్దీన్ ఆరోపించారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి అంతం మాతోనే సాధ్యం, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యం అంటూ నమ్మబలికి అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం గడిచిన మూడేళ్లలో పేదలకు ఏమీ చేయలేక పోయిందని విమర్శించారు. మోదీ ప్రభుత్వం భవిష్యత్తులో పేదలకందించే సబ్సిడీలను ఎత్తివేసేందుకే నగదు బదిలీ పథకానికి శ్రీకారం చుట్టిందని



సమావేశంలో మాట్లాడుతున్న తాజోద్దీన్

ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుశీల, మంజుల, అంభిక, లక్ష్మి, అనురాధ, శ్యామయ్య, శాంతయ్య, రమేశ్ పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలి'

సంగారెడ్డి అర్బన్: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం సీడీపీవోకు ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అంగన్‌వాడీలకు అకారణంగా మెమోలు ఇస్తున్నారని, వారిని మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీలను క్రమబద్ధీకరించి రూ.18వేలు వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్‌రావు

సంగారెడ్డి అర్బన్: బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడిగా కొలిపాక చంద్రశేఖర్‌రావు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం సంగారెడ్డిలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మందుల నాగరాజుతో కలిసి జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితుడినై పార్టీలో చేరినట్లు తెలిపారు. పట్టణంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, టీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతానని హెచ్చరించారు. కార్యక్రమంలో లీగల్‌సెల్ కోకన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి, తెలంగాణ విమోచన కమిటీ జిల్లా చైర్మన్ మురళీధర్‌రెడ్డి, దళిత మోర్చా జిల్లా



నియామకపత్రాన్ని అందజేస్తున్న బుచ్చిరెడ్డి

అధ్యక్షుడు కసిని వాసు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోమల విజయ్‌కుమార్, నాయకులు సుధీర్‌రెడ్డి, రవీందర్, శివంగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సాయిలు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు

సంగారెడ్డి రూరల్: కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు, సంగారెడ్డి డివిజన్ క్లస్టర్ బాధ్యుడు సాయిలు విమర్శించారు. సంగారెడ్డిలోని కేకే భవన్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు రూ. 18వేలు చెల్లించాలని, కాలపరిమితి పూర్తయిన జీవోలను సవరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులతో కలిసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో వివిధ పరిశ్రమల నాయకులు బాగారెడ్డి, బాల్‌రాజ్, లక్ష్మారెడ్డి, ప్రసన్న, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'తల్లి పాలతోనే పిల్లల ఎదుగుదల'



అంగన్‌వాడీ కేంద్రంలో మాట్లాడుతున్న సీడీపీవో జయమ్మ

వట్‌పల్లి: ప్రతి నెలా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు తప్పకుండా తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో జయమ్మ సూచించారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు తప్పకుండా తాగించాలన్నారు. అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితఈశ్వరప్ప, సూపర్‌వైజర్ జ్యోతి, ఏఎన్ఎం మంగమ్మ, అంగన్‌వాడీ సిబ్బంది అంజమ్మ, వినోద తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

హత్నూర: మండల పరిధిలోని బడంపేట గ్రామంలో లక్ష్మీనర్సింహస్వామి విగ్రహ ప్రతిష్ఠ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహప్రతిష్ఠ చేశారు. అనంతరం ఆలయ సమీపంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లె జయశ్రీ, తహసీల్దార్ ప్రభావతి, ఎంపీడీవో ప్రమీలనాయక్, సర్పంచ్ బుచ్చిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



లక్ష్మీ నర్సింహ స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

నారాయణఖేడ్ సినిమాలు

షెట్కార్ సువర్ణ	ఫిదా
వెంకటేశ్వర	గౌతంనంద
పెద్దశంకరంపేట	
లక్ష్మి	బాహుబలి-2

పరవళ్లకు సిద్ధంగా నల్లవాగు నీరు



నిండు కుండలా ప్రాజెక్టు నీరు

సిర్గాపూర్: నల్లవాగు ప్రాజెక్టు ఆయకట్టు భూములు ఖరీఫ్ వరికి సిద్ధంగా మారాయి. నీటి విడుదలకు రంగం సిద్ధమైంది. ఈ పాటికే ప్రాజెక్టు యొక్క కుడి, ఎడమ కాలువలు పూడిక తీత, పొదల ఏరివేత పూర్తయింది. మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టు కింద భూముల రైతులు వరి పంట వేసేందుకు సిద్ధమయ్యారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి పుష్కలంగా నీరు చేరింది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం ఈనెల 3న నీటిని విడుదల చేయనుంది. ఇప్పటికే నారు మళ్లు వేసిన రైతులు నీటి విడుదల కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందించి సాగుకు అనుకూలించాలని రైతులు అంటున్నారు. నెల రోజులుగా వర్షం జాడ లేక వరి నారు మళ్లీ ఎండు ముఖం పట్టాయి. ఈ నీటి విడుదలతో పొలాలు పచ్చబడతాయని రైతులు ఎదురు చూస్తున్నారు.

'చివరి ఆయకట్టు వరకు నల్లవాగు ప్రాజెక్టు నీటిని సరఫరా చేయాలి'

కల్హేర్: నల్లవాగు ప్రాజెక్టు సాగునీటిని ఆయకట్టు చివరి భూముల వరకు సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని నారాయణఖేడ్ ఎంపీపీ అధ్యక్షుడు సంజీవరెడ్డి డిమాండ్ చేశాడు. బుధవారం ఆయన కల్హేర్‌లో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడానికి కృషి చేశామని అన్నారు. ప్రస్తుత రబీ, ఖరీఫ్‌లో కాలువల్లో పూడిక తొలగింపునకు లక్షలు ఖర్చు చేసినా ఆయకట్టు భూములకు సాగునీరు అందడం లేదని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో 1489 అడుగుల నీటి మట్టం ఉందని ఈ నీటి నిల్వతో అధికారులు సక్రమంగా పర్యవేక్షిస్తూ ఆయకట్టు భూములన్నింటికీ ప్రయోజనం కలుగుతుందని సంజీవరెడ్డి అన్నారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ ఛైర్మన్ నర్సింహారెడ్డి, ఏసురెడ్డి పాల్గొన్నారు.

'ప్రారంభమైన పోలీస్ ఠాణా నిర్మాణ పనులు'

నారాయణఖేడ్: నారాయణఖేడ్‌లో నూతన పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణం పనులను బుధవారం ప్రారంభించారు. నారాయణఖేడ్‌లో నిజాంకాలంలో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనం ఉండడంతో ఆధునిక భవన నిర్మాణం కోసం ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసింది. దీంతో గత నెల 12న నిర్మాణం పనులకు మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాస్తు ప్రకారం నిర్మాణం పనులను ప్రారంభించాలని ఆదేశించడంతో కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు.

'రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

కల్హేర్: రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు రాముజ్యోషి కోరాడు. బుధవారం కల్హేర్ జూనియర్ కళాశాలలో టీఆర్ఎస్వీ సభ్యత్వనమోదు చేపట్టారు. అనంతరం రాము జ్యోషి మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తుందని అన్నారు. కళాశాలల మంజూరు, నూతన భవనాల ఏర్పాటుతో పాటు విద్యార్థులకు అవసరమగు అన్ని సౌకర్యాలను కళాశాలలు, పాఠశాలల్లో కల్పిస్తూ వాటి బలోపేతానికి కృషి చేస్తుందని టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు రాము జ్యోషి అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు బండి నిఖిల్, టీఆర్ఎస్వీ నాయకులు రాజేశ్వర్‌గౌడ్, సిద్దు, నవీన్, బాల్‌రాజ్, రాజు పాల్గొన్నారు.

'మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి '

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణంలోని మైనార్టీ బాలుర గురుకులంలో ఖాళీగా ఉన్న సీట్లలో చదువుకోవడానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మహ్మద్ ఖాదర్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పాఠశాలలో 5వ తరగతిలో 15 సీట్లు, 6వ తరగతిలో 9, 7వ తరగతిలో 23 సీట్లు, మైనార్టీ వర్గానికి చెందిన వారివే ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ తరగతుల్లో చదువుకోవడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు తమను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని పూర్తి వివరాలకు 7995057963 లేదా 9440054943 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

మొక్కల సంరక్షణలో 'ఖేడ్' పీఏసీఎస్ సిబ్బంది భేష్



నారాయణఖేడ్ పీఏసీఎస్ ఆవరణలో నాటిన మొక్కలు ఏపుగా పెరుగుతున్న దృశ్యం

నారాయణఖేడ్: హరితహారం కార్యక్రమం అనగానే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ఫొటోలు దిగడం, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అంటుండడం మనం ప్రతి రోజు వింటూనే ఉన్నాం. ఈ మాటలను ఆదర్శంగా తీసుకున్న నారాయణఖేడ్ ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది మాత్రం ఆచరణలో నాటిన మొక్కలను సంరక్షిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారు. నారాయణఖేడ్ పట్టణంలోని ప్రధాన కూడలిలో ఉన్న ప్రాథమిక సహకార సంఘం భవనం ఎదుట ఖాళీ స్థలం కొద్దిమేరకు ఉండడంతో ఆ స్థలంలో ప్రతి రోజు స్థానికులతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారు మూత్ర విసర్జన చేసేవారు. దీంతో పీఏసీఎస్ సీఈవో ఈ స్థలంలో మొక్కలు నాటి కార్యాలయం ఆవరణ పచ్చటి వాతావరణంలో కళకళలాడే విధంగా చేయాలనే ఆలోచనతో గత సంవత్సరం హరితహారం కార్యక్రమంలో భాగంగా దాదాపు 40 మొక్కలు వివిధ రకాలవి నాటారు. నాటిన మొక్కలను పశువులు తినకుండా ఉండడం కోసం ఆ స్థలంలో పెన్సింగ్ వేయించి చిన్న పాటి గేటు కూడా పెట్టించారు. అనంతరం ప్రతి మొక్కకు ప్రతి రోజు నీరు పోసి సంరక్షిస్తూ వచ్చారు. ఏడాది కాలంలోనే నాటిన మొక్కల్లో 90 శాతం చక్కగా పెరిగాయి. గతంలో పీఏసీఎస్ ఆవరణలో దుర్గంధం వచ్చేది. ప్రస్తుతం సిబ్బంది చూపిస్తున్న చొరవతో కార్యాలయ ఆవరణ మొత్తం పచ్చటి మొక్కలతో ఆకట్టుకుంటుంది. మరో ఏడాది పాటు ఈ మొక్కలను సంరక్షిస్తే ఆవరణలో అహ్లాదకరంగా మారుతుందని స్థానికులు తెలుపుతున్నారు. మొక్కలు నాటుతున్న సమయంలోప్రతి ఒక్కరూ చెబుతున్న మాటలను పీఏసీఎస్ సిబ్బంది సంరక్షించి నిరూపిస్తున్నారనేందుకు ఈ మొక్కల సంరక్షణే నిదర్శనం. ప్రతి ఒక్కరూ కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని మొక్కలను సంరక్షిస్తే అన్ని కార్యాలయాలు గ్రామాలు పచ్చటి మొక్కలతో కళకళలాడుతాయని పలువురు అంటున్నారు.

ఒక్కొక్క మొక్కకూ నీరు అందించి సంరక్షించాం



హరితహారం కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరం నాటిన మొక్కలకు ఒక్కొక్క మొక్కకు నీరు అందించి సంరక్షించామని పీఏసీఎస్ అటెండర్ ధన్‌రాజ్ తెలిపారు. తమ సొసైటి ఛైర్మన్ సంగారెడ్డి, సీఈవో జగన్నాథ్ ఆదేశాల మేరకు మొక్కలను సంరక్షించాము. ఈ మొక్కలతో కార్యాలయానికి కొత్త అందం చేకూరింది.

- ధన్‌రాజ్ , అటెండర్

సామాజిక సేవలో ప్రపంచంలోనే అగ్రగామి 'లయన్స్'

• జిల్లా గవర్నర్ మామిడాల శ్రీనివాస్



లయన్స్‌క్లబ్ ఇన్‌స్టాలేషన్ సందర్భంగా 'ఖేడ్'లో పేద మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న దృశ్యం

నారాయణఖేడ్: సామాజిక సేవలో ప్రపంచంలోనే లయన్స్‌క్లబ్ అగ్రగామిగా ఉందని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ మామిడాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాత్రి సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో నారాయణఖేడ్ లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం అల్లాదుర్గమండలం వట్‌పల్లి లయన్స్‌క్లబ్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సమాజంలోని తోటి వారికి తమ వంతు సేవలు అందించాలనే ఆలోచనతో లయన్స్‌క్లబ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లయన్స్‌క్లబ్‌ల ద్వారా విద్యా, వైద్య సేవలు మారుమూల గ్రామాలతో పాటు మౌలిక వసతుల కల్పనకు కూడా కృషి చేయడం జరుగుతుందన్నారు. నారాయణఖేడ్ లాంటి మారుమూల ప్రాంతంలో గత 12 సంవత్సరాలుగా లయన్స్‌క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగిస్తున్నారన్నారు. ప్రధానంగా రక్తదాన శిబిరాలు, నేత్ర వైద్య శిబిరాలతో పాటు దేశ భక్తిని పెంపొందించే కార్యక్రమాలను కూడా కొనసాగించడం అభినందనీయమన్నారు.

ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు కూడా గ్రామీణ ప్రాంతాల వారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమాలను పురస్కరించుకొని నిరుపేద మహిళలకు చీరలను పంపిణి చేశారు.

'సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తాం'

నారాయణఖేడ్: పట్టణంలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యం క్రమంలో పరిష్కరిస్తామని స్థానిక సర్పంచ్ అప్పారావుషెట్కార్ తెలిపారు. బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. సిబ్బంది కొరతతో ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ పరిశుభ్రత చర్యలు చేపడుతున్నామన్నారు. తాగునీటి ఎద్దడి ఉండకుండా కూడా అవసరమైన చర్యలు కూడా తీసుకుంటున్నామన్నారు. అవసరమైన కూడళ్లలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించామని అవసరమైతే మరిన్ని చోట్ల కూడా ఏర్పాటు చేయిస్తామన్నారు. ప్రజలు కూడా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలన్నారు. పట్టణ ప్రజలతో పాటు వ్యాపారులు పన్నులు, లైసెన్సు ఫీజులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఈవో మిస్కిన్, ఉప సర్పంచ్ నజీబ్, ఎంపీటీసీలు రామక్రిష్ణ, పండరిరెడ్డి, వార్డు సభ్యులు అంబాదాస్, దత్తు, సంజీవ్ ఉన్నారు.

15న పద్మశాలీ వివాహ పరిచయ వేదిక

• మెదక్ జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మేకల జయరాములు

నారాయణఖేడ్: పద్మశాలి వివాహ పరిచయ వేదికను జయప్రదం చేసుకోవాలని మెదక్ జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మేకల జయరాములు కోరారు. బుధవారం నారాయణఖేడ్‌లో పరిచయ వేదిక కరపత్రాలను విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ వివాహ వయస్సులో ఉన్న వధూవరులకు వ్యయప్రయాసాలు లేకుండా సంబందాలను కుదుర్చుకోవడం కోసం చేగుంటలోని వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో ఈనెల 15న వేదిక కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ పరిచయ వేదికలో పాల్గొను వారికి ఎలాంటి రుసుము ఉండదన్నారు. ఆసక్తి గల వారు పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన వారు ఈనెల 10లోగా పూర్తి వివరాలతో పోస్టుకార్డు సైజు ఫోటోను జత చేసి తమకు అందజేయాలన్నారు.

కార్యక్రమంలో రాంమందిర్ అధ్యక్షుడు గున్నాల నర్సింలు, స్థానిక పద్మశాలి సంఘం నాయకులు అనంతం, నక్కనర్సింలు, పల్లే పుండరీకం, మెట్టు శ్రీనివాస్, జనార్దన్, శ్రీరాములు ఉన్నారు.

'అధికారుల ఆదేశాలతో డబ్బాలను తొలగించుకుంటున్న వ్యాపారులు'

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ పరిధిలో పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న డబ్బాలను రోడ్డు అభివృద్ధి పనుల కోసం తొలగించాలని రోడ్లు భవనాల శాఖ అధికారులు కోరడంతో బుధవారం వ్యాపారులు డబ్బాలను తొలగించే పనులు చేపట్టారు.

పోలీస్ స్టేషన్ ఎదుటి నుంచి వైద్యశాల గేటు వరకు 33 డబ్బాలు ఉన్నాయి. రోడ్డు అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.35 లక్షల మంజూరు చేయడంతో వాటిని తొలగించాలని డిప్యూటీ ఈఈ శంకర్, ఏఈ రాము, ఎస్ఐ నరేందర్ సూచించడంతో వ్యాపారులు రెండు రోజుల గడువు కోరినప్పటికీ బుధవారం నుంచే తొలగింపు కార్యక్రమం చేపట్టారు.

తల్లిపాలే పిల్లలకు శ్రేష్ఠం

కంగ్టి: తల్లిపాలే పిల్లలకు శ్రేష్ఠమని సర్పంచులు జ్యోతిబాయి శివాజీ, విఠల్‌లు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన కంగ్టి, దెగుల్‌వాడి గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించి దాని ప్రాముఖ్యాన్ని తల్లిపాల విశిష్టతను వివరించారు. తల్లిపాలలో వ్యాధినిరోధక శక్తి ఉంటుందన్నారు. శిశువు పుట్టిన అరగంటలోపే ముర్రుపాలు తాగించాలని సూచించారు.

'వరి పైరుకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి '

నారాయణఖేడ్: వరి పైరుకు కాండం తొలుచు పురుగు ఆశిస్తున్నందున రైతులు సస్య రక్షణ చేపట్టాలని స్థానిక ఏడీఏ శ్రీనివాస్ ప్రసాద్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వరి పైరు ప్రస్తుతం పిలకల దశలో ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో కాండం తొలుచు పురుగు ఆశిస్తుండడంతో మొక్కలు చని పోతున్నాయన్నారు. జింకు ధాతు లోపంతో కొన్ని చోట్ల ఆకులు వాడి పోతున్నాయని తెలిపారు.

జహీరాబాద్ సినిమాలు

మోహన్	ఫిదా
సినీమ్యాక్స్	ముబారకన్
అనురాగ్	గౌతంనంద

పల్లెకు ఎలా వెళ్లేది?

- అధ్వానంగా మారిన రహదారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



రాయిపల్లి-కర్చల్ గ్రామాల మధ్య పాడైన రోడ్డు

రాయికోడ్: గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లన్నీ ధ్వంసంకావడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం వేసిన రోడ్లు దెబ్బతినడంతో నడవడానికి కూడా వీలు లేని పరిస్థితుల్లో మండలంలో కొన్ని రోడ్లు ఉన్నాయి. అందులో భాగంగా సింగితం నుంచి మోరట్గా, మామిడిపల్లి, రాయిపల్లి-కర్చల్, ఇందూర్, బొగ్గులంపల్లి, నాగన్‌పల్లి తదితర గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా ధ్వంసమై శిథిలావస్థలో ఉన్నాయి. ఈ రోడ్లగుండా ప్రతిరోజూ ఎంతోమంది ప్రయాణికులు వెళ్తుంటారు. వర్షాకాలంలో వర్షపు నీరు గుంతల్లో నిండుకోవడంతో గుంతలు కనిపించకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్లపై వెళ్లేందుకు వాహనచోదకులు జంకుతున్నారు. ఈ రోడ్లకు కనీస మరమ్మతులు చేస్తే ఇబ్బందులు కొంత మేరైన తగ్గుతాయని పలువురు ప్రయాణికులు పేర్కొన్నారు. వర్షాలు కురిసిన రోజు ఈ రోడ్లగుండా ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సంబంధిత శాఖాధికారులు స్పందించి వెంటనే పాడైన రోడ్లకు మరమ్మతులు చేసి నూతన రోడ్ల మంజూరుకు కృషి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పాడైన రోడ్డుకు మరమ్మతులు చేయాలి



సింగితం నుంచి కర్చల్ వరకు పాడైన రోడ్డును వెంటనే మరమ్మతులు చేసి ఇబ్బందులను తొలిగించాలి. వర్షం కురిసిన రోజు వాహనంపై ఈ రోడ్డుగుండా వెళ్లాలంటే ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉంది. రాత్రి వేళలో ఈ రోడ్డుగుండా ప్రయాణించాలంటే భయందోళనకు గురవుతున్నాం.

-అనంతరాంగౌడ్, కర్చల్

'రెవెన్యూ సర్వేను సద్వినియోగపర్చుకోవాలి'

రాయికోడ్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సర్వేను సద్వినియోగపర్చుకోవాలని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పి.సతీశ్‌కుమార్, ఉప తహసీల్దార్ నరేందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కుస్నూర్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సమగ్ర సర్వేలో పాల్గొని వారు మాట్లాడారు. గ్రామాల్లో రైతుల భూముల వివరాల్లో తప్పొప్పులు ఉంటే ఈ రెవెన్యూ సర్వేలో సరిచేసుకోవచ్చన్నారు. త్వరలోనే ఈ-పాస్ బుక్ వ్యవస్థ వస్తుందని వారు పేర్కొన్నారు. రైతులు ఆధార్‌నంబర్, ఫోన్‌నంబర్, కుటుంబ సభ్యుల వివరాలను తెలియపర్చాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో గణపతి, గ్రామస్థులు సిద్దన్నపాటిల్, శంకర్, బస్వరాజ్, కుశాల్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో

జహీరాబాద్: జహీరాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ దశరథ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఖాసీంపూర్ గ్రామంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రెండో విడతలో భాగంగా ఆయా గ్రామాల్లో చేపట్టిన రెవెన్యూ సర్వే ద్వారా రికార్డుల్లో దొర్లిన తప్పులను సవరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం మూడో విడతలో భాగంగా కొనసాగుతున్న రెవెన్యూ సర్వేలో వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆర్ఐ షఫీ, రైతులు పాల్గొన్నారు.

'విద్యార్థి దశ నుంచే దేశభక్తిని అలవర్చుకోవాలి'



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎన్ఆర్ఐ నామ వీరేశలింగం

జహీరాబాద్: విద్యార్థి దశ నుంచే దేశభక్తిని అలవర్చుకోవాలని వక్తలు అన్నారు. బుధవారం పట్టణంలోని వాసవీ కల్యాణమండపంలో నామ సుబ్రద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లీడ్ ఇండియా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు భయం అనే పదాన్ని మరిచిపోవాలన్నారు. రాష్ట్రపతి అబ్దుల్‌కలాం ఆజాద్ దేశ నిర్మాణం కోసం కన్న కలలను నిజం కావాలంటే అది విద్యార్థులకే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ నామవీరేశలింగం, నామసుబద్రమ్మ ట్రస్ట్ అధ్యక్షుడు నామరవికిరణ్‌గుప్త, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, మరినా, అమ్మ్యాలమ్మ, నరేశ్‌రెడ్డి, రాజారమేశ్, ప్రశాంత్‌దేశ్‌పాండే పాల్గొన్నారు.

'గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత ఆలోచన మానుకోవాలి'

జహీరాబాద్: కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఎం నాయకులు బుధవారం పట్టణంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొంతమంది ప్రయోజనాల కోసం కోట్లాది మందిని నష్టపర్చడం సరైంది కాదన్నారు.వెంటనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఆందోళను చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అర్షద్, సలీమ్, ముజహిద్, తుల్జారాం, ఫాయిమ్ పాల్గొన్నారు.

'ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అందించాలి'

జహీరాబాద్: అర్హులైన ప్రతి యువతి, యువకులకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అందించేందుకు కృషి చేయాలని డీవైఎఫ్ఐ నాయకులు బుధవారం స్థానిక ఎంపీడీవో రాములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉద్యోగాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతుందని, ప్రభుత్వం వెంటనే అర్హులందరికీ రుణాలు అందించే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు అవినాష్, సుధాకర్, మనీష్, శశి, ప్రణీత్ పాల్గొన్నారు.

'మోతాదుకుమించి ఎరువుల వాడకం చేపట్టరాదు'

రాయికోడ్: రైతులు పత్తిపంటకు మోతాదుకు మించి క్రిమిసంహారక, ఎరువుల వాడకం చేపట్టరాదని మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాంపాడ్ గ్రామంలో పలువురు రైతుల పత్తి, పెసర, మినుము, మొక్కజొన్న, కంది పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు లేక భూమిలోని తేమశాతం తగ్గిపోయిందని, అందుకు గాను రైతులు క్రిమిసంహారక, ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

- డీఎస్పీ నల్లమల రవి



రంజోల్ గురుకుల పాఠశాల ఆవరణలో మొక్కను నాటుతున్న డీఎస్పీ నల్లమల రవి

జహీరాబాద్: ప్రతీఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించుకుంటే పర్యావరణం పరిరక్షించబడుతుందని డీఎస్పీ నల్లమలరవి అన్నారు. బుధవారం జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో గల బాలికల గురుకుల పాఠశాల/కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు అనే నినాదంతో ప్రతి ఒక్కరిని చైతన్యపర్చాల్సిన అవసరం విద్యార్థులు, విద్యావంతులపై ఉందని ఆయన వివరించారు. పచ్చని చెట్లు ప్రకృతికి ఎంతో శోభనిస్తాయన్నారు. వాతావరణాన్ని సమతౌల్యతగా ఉంచేది చెట్లేనని పేర్కొన్నారు. మొక్కలు నాటి వాటిని బతికించుకుని కొంతమేరకు పెరిగాక ఆ మొక్కలే చెట్లుగా ఎదిగి తమను తాము రక్షించుకుంటాయన్నారు. కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, సీఐ సదా నాగరాజు, రూరల్ ఎస్ఐ శ్రీకాంత్, విద్యార్థినులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి'



ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న స్థానిక మాదిగ జేఏసీ నాయకులు

జహీరాబాద్: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తున్నట్లు మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు జె.రవికిరణ్ తెలిపారు. తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తిరవి ఆధ్వర్యంలో ఈ ధర్నా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. బుధవారం నిర్వహించిన ధర్నాలో తనతో పాటు మాదిగ జేఏసీ నాయకులు బండిమోహన్, డేవిడ్, రమేష్, డి.నర్సింలు, అశోక్, ప్రభుదాస్, ప్రేమ్‌కుమార్, మొగులయ్య, సంపత్, ప్రభాకర్ పాల్గొన్నారని పేర్కొన్నారు.

నేడు జహీరాబాద్‌కు మంత్రి హరీశ్‌రావు రాక

జహీరాబాద్: జహీరాబాద్, కోహీర్ మండలాల్లో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసేందుకు గురువారం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు వస్తున్నారు. మొదట 11-20గంటలకు కోహీర్ మండలంలోని కొత్తూర్(డి) గ్రామంలో పార్టీ జెండావిష్కరణ, అక్కడి నుంచి కవేలి గ్రామ శివారులోని హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలను ప్రారంభిస్తారు. 12-10గంటలకు దిగ్వాల్‌లోని వ్యవసాయ గిడ్డంగిని ప్రారంభిస్తారు. 12-30గంటలకు జహీరాబాద్ మండలం పస్తాపూర్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మూడు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. 1గంటకు హోతి(కె) గ్రామంలోని వ్యవసాయ గిడ్డంగిని ప్రారంభించారు. 1-30గంటలకు మొగుడంపల్లి మండలంలోని రాయిపల్లితండా అప్రోచ్ రోడ్డు ప్రారంభానికి శంకుస్థాపన చేస్తారు.

మధ్యాహ్నం 2గంటలకు ఖాసీంపూర్‌లోని మురుగు కాలువల నిర్మాణం పనులకు శంకుస్థాపన, 2-20గంటలకు తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా పండ్ల మార్కెట్ ఆవరణలో మొక్కలను నాటే కార్యక్రమంలో పాల్గొంటారు. 2-40గంటలకు జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో ఐసీయూ యూనిట్‌ను ప్రారంభిస్తారు. 3-30గంటలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రాయల్ కోర్టు ఫంక్షన్ హాల్‌లో చెక్కులను అందజేస్తారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

- సీడీపీవో సుభద్ర

కోహీర్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సీడీపీవో సుభద్ర అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కోహీర్‌లోని జహంగీర్‌వాడలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టినబిడ్డకు తప్పకుండా తల్లిపాలను అందించాలన్నారు. చిన్నపిల్లలకు తల్లిపాలే ఎంతో శ్రేయస్కరమన్నారు. పుట్టిన ప్రతిబిడ్డకు గంటలోపు తల్లిపాలను అందించాలన్నారు. ఆ తర్వాత కూడా రెండు సంవత్సరాల వరకు తల్లి తన బిడ్డకు పాలు ఇవ్వడంతో బిడ్డకు కావాల్సిన పోషకాలు సంవృద్ధిగా లభిస్తాయన్నారు. పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఎదగడానికి తల్లిపాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. వీటిని నివారించాలంటే పుట్టిన ప్రతి బిడ్డకు తప్పక తల్లిపాలు అందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రిజ్వానా, అంగన్‌వాడీ టీచర్లు మంజుల, శైలజ, లక్ష్మి, వనజ, పద్మ పాల్గొన్నారు.

'రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం'

జహీరాబాద్: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో హార్టికల్చర్ విద్యార్థులు చేస్తున్న దీక్షలకు టీడీపీ నేత రేవంత్‌రెడ్డి మద్దతు తెలిపి వారిని కలిసేందుకు వెళ్తాడని ఆయనను పోలీసులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.నరోత్తం అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలపడం, వారికి మద్దతు తెలపడం నేరమా అని ఆయన అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ నియంతృత్వ పాలన సాగిస్తున్నారన్నారు.

'వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి'

జహీరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంరక్షణ వికలాంగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు రాజు అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులకు వెంటనే డబుల్‌బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేయాలన్నారు. అలాగే ప్రతి వికలాంగుడికి 3ఎకరాల సాగుభూమి, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, రుణాలను అందజేయాలన్నారు.

‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?

1. ‘మ్యాన్ బుకర్ ప్రైజ్-2017’ ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన ‘మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో’ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?
ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్



5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా ‘ఆన్ గో’ అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే ‘మహానాయక్ సమ్మాన్-2017’ అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. ‘ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021’కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో ‘రామన్ మెగసెసె’ అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటౌ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?
ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబందు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ
డి) శిఖాశర్మ



24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న ‘సిమోర్గ్’ అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయుయు డి) ఇయాంగ్

36. ‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?
ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)



37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం ‘గ్రీన్ రైల్వే’గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. ‘హంబంటోటా’ పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

సింగరేణి కాలరీస్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్- **బదిలీ వర్కర్ కేటగిరీ 1 (అండర్ గ్రౌండ్)** పోస్టుల భర్తీకోసం షెడ్యూల్డ్ తెగలకు చెందిన పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులను తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకించారు.
మొత్తం ఖాళీలు: 665
అర్హత: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: పదోతరగతి స్థాయిలో నిర్వహించే రాత పరీక్ష ద్వారా
మాధ్యమం: తెలుగు
వేతనం: రోజుకి రూ.604.33
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 7 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
చిరునామా: జి. ఎం(పర్సనల్), ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రిక్రూట్‌మెంట్ సెల్, కొత్తగూడెం కాలరీస్ - 507101, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, తెలంగాణ.
వెబ్‌సైట్: www.scclmines.com

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

జిటిబిహెచ్

న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in


What is the ratio between the speed..


QUANTITATIVE APTITUDE



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these

2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these

3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these

4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these

5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these

6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these

7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700

8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these

9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these

10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.
(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these

RRB, PO's Special

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$

12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$

13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$

14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$

15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travelled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km

2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$

3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $= \frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $= \frac{315}{3}$
$= 105$ km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
$= 54.28\% \approx 54\%$

4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
$= 64.28\% \approx 64\%$

5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr

6. (1) By Alligation method

Mobile		Laptop
+ 25%		– 15%
	+5%	
[5–(–15)] = 20%		[25 –5)] = 20%

Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000

7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
= 10 × 12 : 6 × 12 : 9 × 6
= 20 : 12 : 9
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900

8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day

9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
= 4050
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000

10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a + 7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a + 10) - 3(a + 10) = 0$
$\Rightarrow (a - 3)(a + 10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$

12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a - 3) - 14(a - 3) = 0$
$\Rightarrow (6a - 14)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b + 3) + 7(b + 3) = 0$
$\Rightarrow (6b + 7)(b + 3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$

13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$

14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a - 3) - 12(a - 3) = 0$
$\Rightarrow (5a - 12)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b - 12) - 6(5b - 12) = 0$
$\Rightarrow (5b - 6)(5b - 12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly $= a \geq b$

15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a + 6) + 27(a + b) = 0$
$\Rightarrow (9a + 27)(a + 6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b - 4) + 3(b - 4) = 0$
$\Rightarrow (b + 3)(b - 4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బిఏ/ బికాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబిఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?

సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



నవ్వుల్ నవ్వుల్


వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!

మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!

వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?

మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!

వీరేందర్ : !!!!!!!!!!



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ▸ ....
2. లఆస్యం ▸ ....
3. మాదంప్ర ▸ ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000




ప్రతి వంద మందిలో..

ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?


ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..

లైంగికత



మహిళలు - 52
పురుషులు - 48

మేని ఛాయ (స్కిన్ కలర్)



తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70

కంప్యూటర్



సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93

జాతీయత



ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1

విద్య



కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99

హెచ్ఐవీ


(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)

సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99



ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నోళ్లు - 30
తినడానికి కొరత ఉండేవాళ్ళు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరకపోయేవాళ్ళు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1



స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)




అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14



విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24




జవాబులు

చెప్పగలరా? : సూచన **జంతర్ మంతర్ :** 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం



బొమ్మ గీయండి



పదాలు కనుక్కోండి

M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

క్రియేటివ్ డైరక్టర్ కృష్ణ వంశీ దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30


శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
సాయిరంగా ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
శ్రీరామా 70 ఎ/సి - బహుదుర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినీమా ఎ/సి - నాగారం 11.30,2.30,6.30,9.30

PRASADS 8.45,8.45,8.45,9.30,12.15,12.45,4.00,7.00,7.15,10.15,10.30,10.45
PVR CINEMAS INORBIT MALL 10.10,1.35,4.10,7.35,10.45
PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
PVR CINEMAS CENTRAL MALL 10.10,12.45,4.20,7.15,10.50
PVR CINEMAS FROUM MALL 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
INOX GVK 10.10,1.20,4.20,7.20,10.30
INOX M.P. Mall 10.00,3.50,6.50,10.00
BIG Cinemas AMEERPET 10.10,1.20,7.35,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.15,4.30,10.45
Cinépolis KUKATPALLY 10.00,4.20,7.20,10.40
Cinépolis CCPL - MALKAJGIRI 10.00,4.20,7.40,10.40
Cinépolis ATTAPUR 10.10,4.10,7.30,10.45
TIVOLI SECUNDERABAD సికింద్రాబాద్ - 10.40,1.40,4.30
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
10.00,4.20,7.30,10.20
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN CINE SQUARE UPPAL - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
ASIAN LAXMIKALA CINEPRIDE - 11.00,2.15,6.00,9.15
ASIAN GPR MULTIPLEX KUKATPALLY - 10.30,4.30,7.40,10.40
ASIAN CINEMAS - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA MULTIPLEX - 10.30,4.25,7.20,10.30
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 11.00
BVK MULTIPLEX L.B.NAGAR విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH - చింతల్ 11.15,6.30
ASIAN CINEMAS - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
SVC CINEMAS ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2 CINEMAS ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

వెంకటరామా - వరంగల్	వెంకటేశ్వర - తొర్రూర్	శివం 70 ఎ/సి - సారపాక	కృష్ణా ఎ/సి - నందిపేట్	పార్థసారథి - కల్వకుర్తి	ఓంకార్ - భువనగిరి	సితారా - సంగారెడ్డి	లక్ష్మీశ్రీనివాస - లింగాలఘనపూర్	సంతోష్ - రామయంపేట్	సత్యనారాయణ - మద్దూరు
సుందర్ మ్యాక్స్- ఖమ్మం	నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి	శ్రీనివాస - గోదావరిఖని	వెంకటేశ్వర - పిట్లం	శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట	సాయికృష్ణ - కోదాడ	వెంకటేశ్వర - సిద్దిపేట	బృందావన్ - ఆర్మూర్	శివరామకృష్ణ - వేములవాడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్
తిరుమల - కరీంనగర్	సూర్యా కళామందిర్ - నెక్కొండ	శ్రీనివాస ఎ/సి - జగిత్యాల	వెంకటేశ్వర - దర్పల్లి	మహేశ్వరి - నారాయణపేట్	అంజిరెడ్డి - చౌటుప్పల్	వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్	శ్రీనివాస - భీంగల్	వెంకటేశ్వర - తిరుమలగిరి	లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	విజయభాస్కర్ - భద్రాచలం	లక్ష్మి ఎ/సి - సిరిసిల్లా	సాయిబాబా - షాద్‌నగర్	వెంకటరమణ - మక్తాల్	లక్ష్మి - యాదగిరిగుట్ట	చంద్రా ఎ/సి - తాండూర్	ఆనంద్ - భూపాల్‌పల్లి	రఘు 70 ఎ/సి - చర్ల	లక్ష్మి - ఏటూరినాగారం
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ	సాయిబాలాజీ - సత్తుపల్లి	శ్రీనివాస ఎ/సి - చొప్పదండి	రాఘవేంద్ర - జడ్చర్ల	వెంకటేశ్వర - వనపర్తి	లక్ష్మి 70 ఎ/సి - మాల్	సందీప్ - గంగావతి	లక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్	అన్నపూర్ణ - ముల్కనూర్	రాంరాజ్ - నర్సంపేట్
నటరాజ్ - ఆదిలాబాద్	విశ్వరూప - కొత్తగూడెం	వెంకటేశ్వర - హుస్నాబాద్	పార్థసారథి - కల్వకుర్తి	నవరంగ్ - గద్వాల్	తారా సినీమాస్ - మోత్కూర్	శ్రీదేవి - నిజామాబాద్	లక్ష్మి - శంకరంపేట్	మహేశ్వరి- రాయకల్	అన్నపూర్ణ - చేల్పూర్
సాగర్ ఎ/సి - మెదక్	వేణుగోపాల్ - పాల్వంచ	వెంకటేశ్వర - కమాన్‌పూర్	శ్రీదేవి ఎ/సి - కొత్తకోట	లక్ష్మి 70 ఎ/సి - కోస్గి	వెంకటేశ్వర - వలిగొండ	తిరుమల ఎ/సి - నిర్మల్	నటరాజ్ - హుజురాబాద్	నటరాజ్ ఎ/సి - పరకాల	సాయిరాం - పోచంపల్లి
విజయ - హన్మకొండ	సీతారామా - ఇల్లందు	ప్రియా ఎ/సి - కామారెడ్డి	మహేశ్వరి- నారాయణపేట్	రాఘవ - మిర్యాలగూడ	మయూరి - మంచిర్యాల	వెంకటరమణ - నేరేడుచర్ల	సాయికృష్ణ - పరిగి	శాంభవి - ఖాజీపేట్	రాఘవేంద్రా - మక్తాల్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ	వాసవి ఎ/సి - వైరా	లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి	రాఘవేంద్ర - దేవరకద్ర	నవ్య ఎ/సి - సూర్యాపేట	తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్పూర్				

నేడే చూడండి



సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15


శ్రీదేవి ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళా సినిప్రైడ్ - మూసాపేట్ 11.30,6.15

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఎ/సి - 2.10PM
PVR - బంజారాహిల్స్
PVR ఎ/సి - 4.35PM
PVR ఎ/సి - 1.45PM
INOX ఎ/సి - 4.55PM
INOX ఎ/సి - కాచిగూడ
Cinemas ఎ/సి - 4.20PM
Cinemas ఎ/సి - 7.50PM
Cinépolis ఎ/సి - 8.05PM
Cinépolis ఎ/సి - 5.10PM
Cinépolis ఎ/సి - 8.05PM
TIVOLI - 11.00,4.20
Cine Planet - కొంపల్లి 10.50, 1.40,4.50,7.45
- దిల్‌సుఖ్‌నగర్ 2.00PM
ఎ/సి - 11.15,6.15
ASIAN - 10.50,1.50,7.50
- 11.30,6.15
ASIAN - 1.50,7.40
ASIAN - 1.45,4.50,7.50
ASIAN - 1.45,7.45
ASIAN - దిల్‌సుఖ్‌నగర్
Cinetown - 2.15,9.30
MULTIPLEX - 11.15am
ASIAN - 6.30PM
ASIAN - హన్మకొండ
GEETHA ASIAN - నిజామాబాద్
- కరీంనగర్
ఎ/సి - వరంగల్

తిరుమల - కరీంనగర్ | హరిహర - జమ్మికుంట | శ్రీనివాస - సిద్దిపేట | చంద్ర - తాండూర్
దేవి ఎ/సి - వరంగల్ | సుందర్ మ్యాక్స్ - ఖమ్మం | శ్రీనివాస - మహబూబ్‌నగర్ | సాయిబాబా - షాద్‌నగర్
అశోక - నిజామాబాద్ | విశ్వరూప - కొత్తగూడెం | వెంకటేశ్వర - వనపర్తి | రాఘవేంద్ర - జడ్చర్ల
వెంకట్రామా - మహబూబాబాద్ | వేణుగోపాల్ - పాల్వంచ | మహేశ్వరి - నారాయణపేట | శ్రీదేవి - కొత్తకోట
మయూరి - మంచిర్యాల | సాయిబాలాజి - సత్తుపల్లి | ఓంకార్ - భువనగిరి | బృందావన్ - ఆర్మూర్
శ్రీనివాస - జగిత్యాల | సీతారామ - ఇల్లందు | సాయికృష్ణ - కోదాడ | లక్ష్మీ ఎ/సి - సిరిసిల్ల
రాజేష్ - గోదావరిఖని | సాగర్ డీలక్స్ - మెదక్ | నవ్య - సూర్యాపేట | GLOBAL CINEMAS

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా సినిప్రైడ్ ఎ/సి - మూసాపేట్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ | ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్ | Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
రంగా 70 ఎ/సి - వనపర్తి | మహేశ్వరి - మహబూబ్‌నగర్ | బాబా 35 - నారాయణపేట్

మరియు మీ అభిమాన థియేటర్లలో

SHUKA ENTERTAINMENTS throu REJENDER FILMS - 9848162553



పరమేశ్వరి ఎ/సి - కొత్తగూడెం | మయూరి ఎ/సి - మంచిర్యాల
వాసవి 70 ఎ/సి - మధిర | సాయికృష్ణ 70 ఎ/సి - కోదాడ
సాయిరాజా ఎ/సి - షాద్‌నగర్ | నవ్య 70 ఎ/సి - సూర్యాపేట
విజయభాస్కర్ ఎ/సి - భద్రాచలం | శ్రీనివాస ఎ/సి - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - మహబూబాబాద్ | వేణుగోపాల్ ఎ/సి - పాల్వంచ
సాయిబాబ ఎ/సి - షాద్‌నగర్ | లక్ష్మీ 70 ఎంఎం ఎ/సి - సిరిసిల్లా
హరిహర ఎ/సి - జమ్మికుంట | వెంకటేశ్వర 70 ఎంఎం - సిద్దిపేట
విజయభాస్కర్ - భద్రాచలం |

VISHNAVI MOVIES
9676342345 / 9676376767



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

మూసాపేట్ - 2.30,9.30
ASIAN దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.30,10.30
ASIAN ఎ/సి - కాప్రా 1.30,7.30
ASIAN ఉప్పల్ - 1.40,10.20
ASIAN అత్తాపూర్ 1.30,7.30,10.30
ASIAN ఎ/సి - చింతల్ 6.15PM
PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 4.45PM
Cine Planet కొంపల్లి ఎ/సి - 10.20PM
PVR మాదాపూర్ - 11.15,7.20
PVR బంజారాహిల్స్ - 1.15,7.55
PVR పంజాగుట్ట ఎ/సి - 4.25PM
PVR కూకట్‌పల్లి - 11.00,4.40,7.35
దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.20
INOX బంజారాహిల్స్ - 2.10PM
INOX కాచిగూడ - 4.15PM
అమీర్‌పేట్ - 4.50PM
Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
Cinépolis మల్కాజ్‌గిరి - 10.45PM
Cinépolis అత్తాపూర్ - 10.20PM
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.15,9.15
MULTIPLEX ఎల్.బినగర్ - 7.30PM
GEETHA ASIAN నిజామాబాద్ - 1.50PM
ప్రతిమా ఎ/సి - కరీంనగర్
ఎ/సి - వరంగల్ - 4.00PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్ | మహేశ్వరి - కొత్తగూడెం | శాంత మహల్ - తాండూర్
శ్రీనివాస - ఖమ్మం | వెంకటేశ్వర - సిద్దిపేట | అరవింద్ కాంప్లెక్స్ - నర్సంపేట్
విజయ - హన్మకొండ | సాయిరాజా - షాద్‌నగర్ | అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - కరీంనగర్ | శ్రీరామా ఎ/సి - వనపర్తి | శ్రీనివాస ఎ/సి - బోధన్
నటరాజ్ - నిజామాబాద్ | నటరాజ్ - జగిత్యాల | దేవి 70 ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్ | శ్రీనివాస ఎ/సి - కోదాడ | మహేశ్వరి - నారాయణపేట్
శ్రీనివాస - గోదావరిఖని | భద్రాద్రి ఎ/సి - భువనగిరి | రవి - నాగర్‌కర్నూల్
వెంకటేశ్వర - మంచిర్యాల | అనురాగ్ - జహీరాబాద్ | సాయికృష్ణ - పరిగి
ప్రియ 70 - కామారెడ్డి | |

రేపే బ్రహ్మాండమైన విడుదల



INDRA CINEMAS

రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15

వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15

తారకరామా - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

శ్రీమయూరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 9.00,11.45, 12.00,2.30,2.45, 5.15,5.30,8.00,8.15,11.00
బిగ్ స్క్రీన్: 12.30,4.00,10.15
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
Cinemas బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis 9.40,10.40,11.30,12.30, 1.30,4.40,7.50,9.25,10.15,11.00
Cinépolis 9.40,10.40,12.30,1.30, 3.40,4.40,6.50,7.50,10.00,11.00
Cinépolis 9.40,10.40,11.30,12.30, 1.30,3.40,4.40,6.50,7.50,10.00,11.00
TIVOLI సికింద్రాబాద్ - 11.00,1.50, 4.10,4.45,7.00,7.45,10.00,10.45
Cine Planet 10.40,1.35,4.35,7.20,10.25
మీరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్
ASIAN ఉప్పల్ - 10.35,1.35, 1.55,4.45,7.30,7.40,10.40
ASIAN CINEPRIDE 11.30,2.45,6.20,9.45
ASIAN MULTIPLEX 10.40,1.45,4.50,10.20
ASIAN 10.30,1.25,4.50,7.25,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా - 10.40,1.40,7.40,10.40
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 2.15,6.15,9.15
Cinetown 11.15,2.30,6.15,9.15
MULTIPLEX 11.00,1.50,7.30,10.30
ASIAN SHAH ఎ/సి - చింతల్ 2.30,9.30
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN గీతా ఏషియన్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00

షామా సినిమా - జహనుమా 11.45,2.45,6.00,9.00

ప్రియా ఎ/సి - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30

మెట్రో - బహదుర్‌పుర 11.30,2.30,6.00,9.00

శ్రీసాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00

సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్ 12.00,3.00,7.00,10.00

ఆరాధన - తార్నాక 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.00,9.00

సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

గెలాక్సి ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

జెమిని పిక్చర్ ప్యాలెస్ - వరంగల్ | సాయిరాజా - షాద్‌నగర్ | దుర్గా కళామందిర్ - జగిత్యాల | మంజునాథ్ - సింధనూర్
దేవి 70 ఎ/సి - వరంగల్ | శ్రీనివాస ఎ/సి - తాండూరు | ఎస్‌వి‌ఎస్ - రాయచూర్ | జయశ్రీ ఎ/సి - షాపూర్
ఆదిత్యా 70 ఎ/సి - ఖమ్మం | సినీమ్యాక్స్ - జహీరాబాద్ | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ | వెంకటేశ్వర - బసవకళ్యాణ్
తిరుమల - నిజామాబాద్ | పరమేశ్వరి - కొత్తగూడెం | మీరాజ్ సినిమాస్ - గుల్బర్గ | లక్ష్మీ 70 ఎ/సి - కొప్పల్
మమత ఎ/సి - కరీంనగర్ | అలంకార్ - సూర్యాపేట | ముక్తా ఎ2 - గుల్బర్గ | ఎస్‌ఎస్‌టి - రాయచూర్
నటరాజ్ - నిజామాబాద్ | శ్రీనివాస ఎ/సి - కోదాడ | అమర్ 70 ఎ/సి - బళ్ళారి | ఇంద్ర సప్నమాల్ - బీదర్
శ్రీగణేష్ ఎ/సి - ఆదిలాబాద్ | లక్ష్మీ 70 ఎ/సి - కొప్పల్ | అమర్ ఎ/సి - గంగావతి |
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | | |

INDRA FILMS RELEASE

చంటిగాడు, గుండమ్మగారి మనవడు, లవ్లీ వంటి సూపర్‌హిట్ చిత్రాల తర్వాత డైనమిక్ లేడీ డైరెక్టర్ జయ.బి దర్శకత్వంలో వస్తున్న మరో సూపర్ మ్యూజికల్ లవ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PVR కూకట్‌పల్లి | Cinépolis కూకట్‌పల్లి | Cinemas శామీర్‌పేట | Cine Planet కొంపల్లి

శుక్రవారం నుండి

స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్

రాజా డీలక్స్ - కరీంనగర్ | నటరాజ్ - హుజూరాబాద్
కృష్ణ ఎ/సి - సత్తుపల్లి | సాయికృష్ణ - పరిగి
ssvగణేష్ - షాద్‌నగర్ | వేణుగోపాల్ - పాల్వంచ

త్వరలో:

అలంకార్ - సూర్యాపేట | వెంకటేశ్వర - మరిపెడ | వెంకటేశ్వర - తిరుమలగిరి

పండ్ల తోటల పెంపకంపై డాక్యుమెంటరీ

• ఆనెగుంట, శేఖాపూర్‌లో చిత్రీకరణ

జహీరాబాద్: ఉపాధిహామీలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు బుధవారం ఆనెగుంట, శేఖాపూర్ గ్రామాలలో పండ్ల తోటల పెంపకంపై డాక్యుమెంటరీ చిత్రీకరణ నిర్వహించారు. డ్రోన్ కెమెరాల సహాయంతో రైతుల పొలాల్లోని పండ్ల తోటల తీరుతెన్నులను, పశువుల నీటి తొట్లను చిత్రీకరించారు. టేకూ, మామిడి మొక్కల పెంపకం, డంపింగ్‌యార్డ్, మట్టి రోడ్డు నిర్మాణం పనులను డాక్యుమెంటరీలో పొందుపర్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో భాగంగా టేకు మొక్కల సరఫరాకు గాను నర్సరీల నిర్వహణ తీరుపై రైతులకు వివరించారు. ఉపాధిహామీ ద్వారా పండ్ల తోటల పెంపకం, టేకు మొక్కల పెంపకం, ఇంకుడు గుంతలు, పాం పాండ్స్, వ్యక్తిగత మరుగుదొడ్లు తదితర 18 రకాల పనులను చేపడుతున్నట్లు చెప్పారు. అలాగే రైతుల బీడు భూములను కూడా సాగులోకి తేవడం ఉపాధిహామీ ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ రాజు, ఎంపీడీవో రాములు, ఏపీవో రాజ్‌కుమార్, సర్పంచ్ జగదీశ్వర్, ఎంపీటీసీ నాగ్‌శెట్టి, టెక్నికల్ అసిస్టెంట్ ప్రదీప్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



శేఖాపూర్ గ్రామంలో డాక్యుమెంటరీ చిత్రీకరణలో పాల్గొన్న అధికారులు





తహసీల్దార్ కార్యాలయంలో మొక్కల కోసం తీసిన గుంతలు, మొక్కలను నాటుతున్న విద్యార్థులు

హరితహారంలో జిన్నారం వెనుకబాటు

- 25 శాతం కూడా పూర్తికాని లక్ష్యం
- దూరం దూరంగా ప్రభుత్వ శాఖలు
- మొక్కలు అందుబాటులో లేవని జాప్యం
- అంటీముట్టనట్లుగా అధికార పార్టీ నాయకులు

జిన్నారం: ప్రభుత్వ శాఖల అధికారులే హరిత హారం కార్యక్రమంపై అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండలస్థాయిలో ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో పర్యవేక్షించాలి. పూర్తిస్థాయి ఎంపీడీవో లేకపోవడం ఇన్‌చార్జి అధికారి పర్యవేక్షణ కొరవడడంతో మూడో దశ హరితహారం కార్యక్రమంలో జిల్లాలో జిన్నారం మండలం వెనుకబడింది. ప్రజాప్రతినిధులు, అధికారపార్టీ నాయకులదీ అదే తీరు. పలు ప్రభుత్వ శాఖలైతే కనీసం తమ కార్యాలయాల ప్రహరీలలో ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలు నాటే సమయం కూడా లేనంత బిజీగా పని చేస్తున్నారు. మండలంలో నాటేందుకు సరిపడా మొక్కలు అందుబాటులో లేవని కొందరు అధికారులు చెబుతున్నారు. ఇప్పటి వరకు మండలానికి కేటాయించిన లక్ష్యంలో 25 శాతం కూడా మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి కాలేదు.

శభాష్ పోలీస్, విద్యాశాఖ

మండలంలో జూలై 12న మూడో విడత హరిత హారం కార్యక్రమం ప్రారంభమైంది. నాటి నుంచే పోలీస్, విద్యా శాఖలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాయి. ముఖ్యంగా జిన్నారం, బొల్లారం పీఎస్‌ల ఆధ్వర్యంలో సీఐ, ఎస్‌ఐలు వెంకటేశం, సతీష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సాయిరాంలు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిన్నారం పోలీసుల ఆధ్వర్యంలో నల్తూరు, వావిలాల, ఊట్ల, జిన్నారం తదితర గ్రామాలలో, బొల్లారంలో పాఠశాలలు, బహిరంగ ప్రాంతాలలో పోలీసులు మొక్కలు నాటారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎంఈవో ప్రకాష్ పాఠశాలలను సమన్వయం చేయడంతో అన్ని చోట్ల విద్యార్థులు భారీగానే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమలు హరిత హారం కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యాయి.

ఇతర శాఖల తీరు దారుణం

మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా భావించాలని ప్రభుత్వం మొత్తుకుంటున్నా వాటి బాస్‌లు, ఉద్యోగులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మూడో దశలో ఏ ఒక్క రోజు పాల్గొనని అధికారులతో పాటు, కనీసం తమ కార్యాలయంలోనూ ఒక్క మొక్క నాటని వారు ఉన్నారు. విద్యావంతులు ఇలా నిర్లక్ష్యం వహించడం విమర్శలకు తావిస్తున్నది. తమ పరిసరాల్లో సమృద్ధిగా నీరు నాటడానికి అనువైన ఖాళీ స్థలం, రోజు వారి పర్యవేక్షణకు సహాయక సిబ్బంది ఉన్నా కొందరు అధికారులు మొక్కలు నాటాలన్న ఆలోచనే చేయడం లేదు.

అధికార పార్టీలోనూ అంతే !

ముఖ్య నాయకులు పర్యటనకు వస్తే పెద్ద కాన్వాయ్‌తో హడావిడి చేసే అధికార పార్టీ నాయకులు మొక్కలు నాటడం పట్ల ఆసక్తి చూపడం లేదు. తమ పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రకటించే ఏ కార్యక్రమమైనా దగ్గరుండి విజయవంతం చేసే టీఆర్‌ఎస్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ దఫా హరితహారం విషయంలో అనాసక్తిగా ఉన్నారు. గతంలో ఎమ్మెల్యే వచ్చి ప్రతి గ్రామంలో మొక్కలు నాటితే పోటీలు పడి మొక్కలు నాటిన నాయకులు నేడు పత్తా లేకుండాపోయారు. జిల్లా అధికార యంత్రాగం స్పందించి మండలంలో హరితహారం కోసం ప్రభుత్వ శాఖలకు కేటాయించిన టార్గెట్ పూర్తి చేసేలా చూడాలని, పూర్తిస్థాయి ఎంపీడీవోనూ నియమించి, మొక్కలను అందుబాటులో ఉంచాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

మొక్కుబడి బోర్డులు

• పది నెలలైనా మారని రాతలు


కంది : జిల్లా పేరు మారి పది నెలలైంది. బోర్డుల మీది రాతలు మాత్రం మారలేదు. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు ఇంకా నిద్రావస్థలో ఉన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాను మూడు జిల్లాలుగా విభజించి పది నెలలు గడిచినా అధికారులు మాత్రం నిద్ర వీడడం లేదు. కంది మండలం ఎర్దనూర్ గ్రామ పంచాయతీ బోర్డుపై మెదక్ జిల్లా సంగారెడ్డి మండలం అని రాసి ఉండడం గ్రామ పంచాయతీ అధికారుల పని తీరుకు నిదర్శనం. అలాగే ఎర్దనూర్ వీఆర్‌వో కార్యాలయంపై కూడా మెదక్ జిల్లా సంగారెడ్డి మండలం అని రాసి ఉంది.

మన పంచాయతీరాజ్ శాఖ అధికారులు సంగారెడ్డి జిల్లాను మెదక్ జిల్లాగా పొందుపరిచి ఏకంగా బోర్డు ఏర్పాటు చేశారు. పైగా ఆ సూచిక బోర్డుపై సరైన సమాచారం కూడా రాయకపోవడం వారి పని తీరుకు అద్దం పడుతోంది. కంది నుంచి చిమ్నాపూర్‌కు వెళ్లే దారిలో వారు ఏర్పాటు చేసిన బోర్డే ఇందుకు నిదర్శనం. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ మెదక్ సర్కిల్, మెదక్ జిల్లా కలెక్టర్ పేరుతో బోర్డు ఏర్పాటు చేసి, ఈ రోడ్డు మాన్యువల్ ప్రకారం టన్నుల లోడు వరకు డిజైన్ చేశాము అన్నారే తప్ప ఎంత లోడ్ అని పొందుపర్చలేదు. పైగా కేజీవీల్ ఈ రహదారిలో తిరిగితే జరిమానా వేస్తామని బోర్డుపై పేర్కొన్నారు. ఎంత వేసేది రాయలేదు.



ఎర్దనూరు రెవెన్యూ కార్యాలయం బోర్డు





ఎర్దనూరు గ్రామపంచాయతీ కార్యాలయం, కంది నుంచి చిమ్నాపూర్ గ్రామానికి వెళ్లే దారి పక్కన ఏర్పాటు చేసిన సమాచారం లేని బోర్డు ఇదే

వివాహానికి హాజరైన ఉప సభాపతి, ఎమ్మెల్యే

మెదక్ అర్బన్: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ సీఎస్ఐ చర్చి బిషప్ సాల్మన్‌రాజ్ కుమారుడు దయానంద్‌తో రిచల్ పెళ్లి బుధవారం మెదక్ చర్చిలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, వైస్‌చైర్మన్ రాగి అశోక్, కౌన్సిలర్లు, మతగురువులు, చర్చి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి





విద్యార్థుల నీటి కష్టాలు

కోహీర్ మండలం కవేలి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు సరిగా అందం లేదు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు చేతిపంపు వద్ద, వాటర్ ట్యాంకు వద్దనున్న నల్లా దగ్గర తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు.

- కోహీర్

పచ్చని ప్రమాదం !



ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఓసారి చూడండి.. కొన్నేళ్లుగా పట్టించుకోకపోవడంతో పచ్చని తీగలు, చెట్లు అల్లుకున్నాయి. వర్షం పడినపుడు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మంటలు వస్తున్నాయి. తూప్రాన్ పట్టణంలోని కేశవనగర్‌లో ఉన్న రిలయన్స్ సంస్థ సెల్ టవర్ కోసం ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను వినియోగిస్తున్నది.

- తూప్రాన్

వరాలతల్లి.. వరలక్ష్మి

- ధన, ధాన్య, సంతానం, ఐశ్వర్యం వంటి సంపదలిచ్చే అమ్మవారు
- శ్రావణమాసంలోని పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజు ప్రత్యేక పూజ
- 4న వరలక్ష్మీ వ్రతం
- పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం
- ఆచారాన్ని బట్టి బంగారు బిళ్లపై లక్ష్మీదేవి ఆకారం ముద్రణ



కొమురవెల్లి రూరల్ : వరదాయిని వరలక్ష్మి. అష్టలక్ష్ములు అనుగ్రహించే ధన, ధాన్య, సంతానం, ఐశ్వర్యాల వంటి అనేక సంపదలు వరలక్ష్మిని ఆరాధించడం వల్ల పొందవచ్చునని భక్తుల విశ్వాసం. విష్ణుమూర్తి అర్ధాంగి అయిన మహాలక్ష్మిని ఆరాధించడం వల్ల కోరిన కోరికలన్నీ తీరుతాయని ప్రజల నమ్మకం. శ్రావణమాసంలోని పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. వ్రతం సందర్భంగా వరలక్ష్మీ అమ్మవారి ప్రతిమను సిద్ధం చేసుకుంటారు. అలంకరించిన స్థలంలో పైన కలశస్థాపన చేసి, గణపతి పూజ పూర్తి చేసి పంచామృతాలతో అమ్మవారి ప్రతిమను అభిషేకిస్తారు. అన్ని ఉపచారాలతో పూజ పూర్తి చేసి రమ్యమైన హారతులతో ప్రార్థన చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో వంశపారంపర్య సాంప్రదాయాన్ని అనుసరించి బంగారు బిళ్ల (కాసు) పై లక్ష్మీదేవి ఆకారాన్ని ముద్ర వేయించి పూజిస్తారు. సంవత్సరానికి ఒకటిచొప్పున ఏర్పడిన ఈ కాసులను పేర్చి మెడలో ధరిస్తారు. వడికిన దారముతో దోరము తయారు చేసి అమ్మవారి ముందుంచి అర్చిస్తారు. షడ్రుచులతో తయారుచేసిన పక్వ పదార్థాలను నివేదన చేస్తారు. ముత్తైదువులను, ఇరుగుపొరుగు వారిని ఆహ్వానించి ఫలపుష్పాలను, పసుపుకుంకుమలతో కూడిన వాయనాన్ని దానం చేస్తారు. నూతన వస్త్రాలను ఇచ్చి నమస్కరిస్తారు.



వరలక్ష్మీదేవి శ్లోకం



పాలకడలిన శయనించు ప్రభువు చెంత
మేలిముసుగున ముంగురుల్ సుడులు తిరుగ
వాసమున్నట్టి శ్రీ వాసుదేవు పత్ని
వేడుకుందును వరలక్ష్మీ వేగరమ్ము.
కళలు గురిసెడి ముఖమున కాంతులీన
చిన్ని నుదుటను సింధూర తిలకమొప్ప
కనుల మెరుపులు జగతి వెన్నెలను పరువ
వేడుకొందును వరలక్ష్మీ వేగరమ్ము.
మందహాసము మదిని చందనము గురియ
కంకణమ్ముల ఖణ ఖణ ధ్వనులు జేయ
ఘల్లు ఘల్లున గజ్జెలందియలు మ్రోయ
వేడుకొందును వరలక్ష్మీ వేగరమ్ము.

-పొర్నంది రాధాశర్మ, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు



ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్ ధ్రువీకరణ పత్రం, జ్ఞాపికతో ఎన్నవెల్లి రాజమౌళి (ఫైల్)



సిద్దిపేటలోని తులిప్స్ కాన్సెప్ట్ స్కూల్‌లో రాజమౌళిని సన్మానిస్తున్న విద్యార్థినులు (ఫైల్)

చిన్నారుల చెంతకు

కథల తాతయ్య

కథ.. ఒక్కొక్కరు ఒక రకంగా చెబుతారు. అందులో ఎన్నవెల్లి రాజమౌళిది ప్రత్యేక విధానం. విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో చెప్పడం ఆయన ప్రత్యేకత. పాఠశాలల్లో రాజమౌళి ప్రదర్శన గంట వరకు ఉంటుంది. కథలు చెప్పేటపుడు పిల్లలను ఆ కథలో భాగస్వాములుగా చేస్తాడు. నవ్వుతాడు.. నవ్విస్తాడు. తన మాటలతో ఆనందపరుస్తాడు. అందుకే ఆయన కథంటే చిన్నారులకు ప్రాణం. ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ చేశాక సొంత ఖర్చులతో బాల వికాస యాత్ర పేరిట తెలంగాణ అంతటా పర్యటిస్తున్నారు. ఈయన బాల సాహిత్యంలో పలు కథలు, గేయాలు రచించి పుస్తకాలు ప్రచురించారు.



తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ సాహితీవేత్తగా శాతవాహన విశ్వ విద్యాలయం ఉపకులపతి కడారు వీరారెడ్డిచే జ్ఞాపిక తీసుకుంటున్న రాజమౌళి (ఫైల్)



తొగుట మండలం బంజేరుపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో కథ చెబుతున్న ఎన్నవెల్లి రాజమౌళి(ఫైల్)

- తెలంగాణ అంతటా బాల వికాస యాత్రకు సిద్ధమైన ఎన్నవెల్లి రాజమౌళి
- జూన్‌లో రెండో విడత యాత్ర ప్రారంభం
- ఉత్తమ ఉపాధ్యాయునిగా, బాల సాహిత్యంలో కవిగా గుర్తింపు
- విద్యార్థుల ఆనందమే పరమావధిగా జీవిస్తున్న రచయిత
- ఆయన కథ వినడమంటే చిన్నారులకు చాలా ఇష్టం

సిద్దిపేట : సిద్దిపేట మండలం తడ్కపల్లికి చెందిన ఎన్నవెల్లి రాజమౌళి తాతయ్య నాగేంద్రయ్య (నానమ్మ అన్న) సంస్థానాల్లో హరికథలు చెప్పి సన్మానం పొందారట. ఆయన ప్రభావం రాజమౌళిలో బాల్యం నుంచే పడింది. హైస్కూల్ చదివే రోజుల్లో సినిమా అయినా భాగవతమైనా, హరికథైనా చూస్తే తర్వాత తోటి మిత్రుల ఎదుట అభినయంతో ప్రదర్శించేవారు. పెద్ద వాడయ్యాక నిరుద్యోగిగా ఎన్ని బాధలు వచ్చినా, సంతోషమొచ్చినా సినిమా పాటలు పాడుకుని ఊరట పొందేవారు. ఈ అనుకరణ, కథలు చెప్పే విధానం, పాటలు పాడే విధానం ఉపాధ్యాయ వృత్తిలో బాగా ఉపయోగపడిందని రాజమౌళి అంటారు.

ఉపాధ్యాయుడిగా

ఎన్నవెల్లి రాజమౌళి 1982 లో నారాయణఖేడ్ మండలం తుర్కపల్లిలో టీచర్‌గా ఉద్యోగంగా చేరారు. 2011 డిసెంబర్‌లో తొగుట మండలం ఘనపురం ప్రాథమిక పాఠశాలలో పదవీ విరమణ పొందారు. 2005లో ఆంధ్రజ్యోతి- ఎమెస్కో సంయుక్తంగా నిర్వహించిన బడి నేర్పిన పాఠాలు వ్యాస సంకలనంలో ఈయన రచనకు చోటు దక్కింది. ఈ సంకలనం కోసం 1100మంది వ్యాసాలు పంపగా రాజమౌళి రచించిన ఒడి నుంచి బడికి- బడి నుంచి గుడికి వ్యాసం ప్రచురితమైంది. ఈ రచనకు పారితోషికం లభించడమే కాక రాష్ట్ర బహుమతి పొందినట్లు ధ్రువపత్రంతో పాటు స్వర్ణపతకంతో సత్కారం పొందారు. 2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. 1997లో స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా నాగరికుల జవాబుదారీ అంశంపై పది నినాదాలు రాసిన ఆయనకు రాష్ట్ర స్థాయి బహుమతి లభించింది. 2005లో విద్యార్థులలో విలువలు పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అంశంపై రాసిన వ్యాసానికి లయన్స్ క్లబ్‌వారు బంగారు పతకంతో సత్కరించారు. 1999 సంవత్సరంలో తడ్కపల్లిలో సంచార జాతికి చెందిన ఇద్దరు కొట్టుకోవడంతో ఒకరు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు వచ్చి కేసు చేసేంతవరకు గాయపడిన వ్యక్తి అలాగే ఉండాలని వీఏవో అభ్యంతరం చెప్పినా పట్టించుకోకుండా అతన్ని సిద్దిపేట ఆస్పత్రిలో చేర్పించినందుకు రెడ్ అండ్ వైట్ ఢిల్లీ వారు బ్రేవరీ అవార్డు అందజేశారు.

ఉద్యోగ విరమణ అనంతరం

ఉపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ అనంతరం తన శిష్యుని వివాహానికి భార్య మల్లేశ్వరితో బస్సులో జోగిపేట వెళ్తుండగా పాఠశాలలకు వెళ్లి కథలు, పద్యాలు వినిపించాలనే ఆలోచన వచ్చిందని రాజమౌళికి వచ్చింది. ఆ విషయం తన మిత్రుడు వర్కోలు లక్ష్మయ్యకు చెప్పగానే బాగుంటుందని ప్రోత్సహించారు. ఎప్పుడు, ఎలా ప్రారంభించాలని ఆలోచిస్తుండగా 2012 జూన్‌లో అప్పటి తొగుట ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి రాజమౌళికి ఫోన్ చేశారు. అప్పటికే కథల రాజుగా దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన ఆయన ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి కథలు చెప్తానంటే సర్క్యులర్ ఇస్తానని చెప్పారు. ఆయన ప్రోత్సాహంతో తొగుట మండలంలోని పల్లెపహాడ్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలలో బాలవికాస యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ యాత్ర పేరిట తెలంగాణలోని 263 పాఠశాలల్లో స్వచ్ఛందంగా కార్యక్రమాలు నిర్వహించారు. అలా చేసినందుకు 2015లో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో రాజమౌళికి చోటు లభించింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం 2015లో సిద్దిపేట మండల స్థాయిలో ఉత్తమ సాహితీ వేత్తగా రూ.10,116లతో ప్రభుత్వ సత్కారాన్ని ఆయన పొందారు. అదే సంవత్సరం కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం వారిచే రాష్ట్ర స్థాయి ఉత్తమ సాహితీ వేత్తగా అవార్డు అందుకున్నారు. ఇలా పలుమార్లు తన ప్రత్యేకతను చాటుకుంటూ రాజమౌళి ఎన్నో అవార్డులు అందుకున్నారు.

రాగయుక్తంగా, భావయుక్తంగా

పాఠశాలల్లో రాజమౌళి ప్రదర్శన గంట వరకు ఉంటుంది. పద్యాలు రాగయుక్తంగా, భావయుక్తంగా పాడి పిల్లలతో పాడించడం ఆయన ప్రత్యేకత. కథలు చెప్పేటపుడు పిల్లలను ఆకథలో భాగస్వాములుగా చేస్తాడు. నవ్వుతాడు, నవ్విస్తాడు. మొత్తంపై హాస్యంతో అలరిస్తాడు. బాలవికాస యాత్రలో ఆయన ఎన్నో సన్మానాలు పొందారు. మొదట్లో ఎంఈవోలు సర్క్యులర్లు ఇచ్చినా తర్వాత కాలంలో వివిధ పత్రికల్లో వచ్చిన వార్తలే ఆయనకు మార్గదర్శనం చేశాయి. వార్తల కటింగ్‌లు లామినేషన్ చేసుకొని ప్రధానోపాధ్యాయులకు చూపించగానే ప్రదర్శన ఇవ్వడానికి ముందుకొచ్చేవారు. పూర్వ మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్‌లో బంధువుల పెళ్లికి వెళ్లినపుడు అక్కడున్న ఒక పాఠశాలకు వెళ్లి ప్రదర్శన ఇవ్వడం చూస్తే ఆయనకు కథలు చెప్పడంలో ఉన్న ఆసక్తి ఏమిటో మనకు తెలుస్తుంది. ఇలా బంధువులు, చివరకు కన్న కూతురు ఇంటికి వెళ్లినపుడు, భద్రాచలంలాంటి క్షేత్రాలకు వెళ్లినప్పుడు కూడా ఆయన సమీపంలోని పాఠశాలలను బాల వికాస యాత్ర కు వేదికలుగా మలుచుకున్నారు. పాఠశాలలకు వెళ్లినపుడు ప్రధానోపాధ్యాయుల స్పందనలు రాయిస్తే నాలుగు డైరీలు నిండాయి. ఇప్పుడు 5వ డైరీలో ఆయన రాయిస్తున్నారు. ఇలా మొదటి విడత బాల వికాస యాత్రలో పూర్వపు తెలంగాణ పది జిల్లాలలోని 24 మండలాలల్లో 263 ప్రదర్శనలు ఇచ్చారు. బాలవికాస యాత్ర ఐదేళ్లు పూర్తి చేసుకుంది. తాను మొదట వెళ్లిన పాఠశాలల విద్యార్థులు ఇప్పుడు హైస్కూళ్లకు వెళ్లారు. అంతటా కొత్త పిల్లలుంటారని భావించిన ఎన్నవెల్లి రాజమౌళి 2017 జూన్ 28న తాను మొట్టమొదట బాల వికాస యాత్ర ప్రారంభించిన పల్లెపహాడ్ ప్రాథమిక పాఠశాల నుంచే రెండో విడత యాత్రకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికీ పలు పాఠశాలల్లో ప్రదర్శనలిచ్చారు.

ముద్రిత రచనలు

చిలుక పలుకులు(బాల గేయాలు), బాలల మనస్తత్వాలు (విద్యా విషయక వ్యాస సంపుటి), నేను, పూర్ణాంగి(కవిత సంపుటిలు), భక్తపోతన(భారత,భారతీ పుస్తకమాల), ఎన్నవెల్లి కథలు, అమ్మమ్మ కథలు(బాలల కథలు) పుస్తకాలను రాజమౌళి ప్రచురించారు. కథలు, కవితలు పలు పత్రికల్లో ప్రచురితమయ్యాయి.

శక్తి ఉన్నంత వరకు బాల వికాస యాత్ర నిర్వహిస్తా

కథల తాతయ్యగా, బాల సాహితీ శిల్పిగా నాకు లభించిన గుర్తింపునకు అనుగుణంగా నా శరీరంలో శక్తి ఉన్నంత వరకు బాల వికాస యాత్ర నిర్వహిస్తా. ఎన్ని అవార్డులు వచ్చినా, రివార్డులు వచ్చినా వాటన్నింటికంటే పిల్లల ఆనందమే నాకు ఇష్టం. వారితో లీనంకావడమే నాకు పెద్ద అవార్డు. పిల్లల ముద్దుముద్దు మాటలు వినడమంటే మక్కువ. - ఎన్నవెల్లి రాజమౌళి

ఉద్యోగం లేదు..

ఆటోనే జీవనాధారం



- చదివిన చదువులకు తగిన జాబ్‌లు రాకపోవడంతో స్వయం ఉపాధిని ఎంచుకున్న యువకులు
- ఇబ్బందుల మధ్య జీవనం
- ఆటోలు నిలిపేందుకు స్టాండ్‌ల సమస్య
- సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్న డ్రైవర్లు

నారాయణఖేడ్ : చదివిన చదువులకు అనుగుణంగా ఉద్యోగాలు రాకపోవడంతో వారంతా ఆటోడ్రైవర్లుగా మారారు. కుటుంబ పోషణకు రేయింబవళ్లు అష్టకష్టాలుపడుతున్నారు. నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన కొందరు యువకులు ఉద్యోగావకాశాలు లేకపోవడంతో గత్యంతరం లేక ఆటోవాలాలుగా మారారు. ఇందులో కొందరు ఆటోలు కొనేందుకు డబ్బుల్లేక రోజూ అద్దె ప్రాతిపాదికన ఇతరుల ఆటోలు నడుపుతున్నారు. మరికొందరు ఫైనాన్సర్ల ఆర్థిక సహాయంతో ఆటోలను కొనుగోలు చేసి నడుపుతున్నారు. ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు కష్టపడి ఆటోలు నడుపుతున్నా.. తమకు మిగిలేది అంతంత మాత్రమేనని ఈ యువకులు ఆవేదన చెందుతున్నారు. అలాగే మరిన్ని ఇబ్బందులను వీరు ఎదుర్కొంటున్నారు. కొన్నిసార్లు పోలీసుల వేధింపులతో భయంభయంగా ఆటోలు నడపాల్సి వస్తుంది. పెరిగిన నిర్వహణ చార్జీల వల్ల సామర్థ్యానికి మించి ప్రయాణికులను చేరవేస్తేనే గిట్టుబాటు అవుతుంది. కొన్ని సార్లు ప్రయాణికులు దొరకని పరిస్థితి కూడా ఉంటుంది. ఆ పరిస్థితుల్లో గంటల తరబడి వారి కోసం నిరీక్షణ చేయాల్సి ఉంటుంది. దీంతో చాలాసార్లు రాత్రిదాకా వేచి చూసిన ప్రయాణికులు లేక ఒట్టి చేతులతో ఇంటికి వెళ్లిన సందర్భాలున్నాయని ఈ ఆటో డ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. తాము సేవా దృక్పథంతోనే పని చేస్తున్నప్పటికీ కనీసం తమకు ఆటోలు నిలపడానికి అడ్డాలు కూడా లేవని వీరు పేర్కొంటున్నారు. ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రోత్సాహకాలు లేవన్నారు. ఆటో నడప డానికి లైసెన్సులు కూడా పొందలేని పరిస్థితుల్లో కొందరు ఉన్నారని, ప్రభుత్వం ఆటో వాలాలను ఆదరించాలని వీరు కోరుతున్నారు. తమకు కూడా ప్రభుత్వం ఇతర వృత్తుల వారికి అందిస్తున్న విధంగా కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు ఇప్పించడమే కాకుండా విద్యార్హతలతో నిమిత్తం లేకుండా డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని పేర్కొన్నారు. ఇక 50 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ప్రతి నెలా పింఛన్ సౌకర్యం కల్పించాలని ఆటో కార్మికులు కోరుతున్నారు.



ఆటో నడుపుతున్న సంజీవన్‌రావుపేటకు చెందిన రాములు

భయం భయంగా ఆటో నడుపుతున్నాం



కుటుంబ పోషణ కోసం చదువుకున్న చదువుకు ఉద్యోగం లేక ఆటో డ్రైవర్‌గా మారాను. ఉదయం లేచింది మొదలు ఆటో తీసుకుని ఇంటి నుంచి బయల్దేరుతాను. ప్రయాణికుల కోసం వెళ్తున్న క్రమంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయోనని భయంభయంగా ఆటో నడపాల్సి వస్తుంది. మేము ఆటోలను నిలపడానికి కనీసం అడ్డాలు కూడా లేవు. అందువల్ల ప్రభుత్వం ఆటో అడ్డాలను ఏర్పాటు చేసి అధికారుల వేధింపులు ఉండకుండా చూడాలి.

- ఖాజా, ఆటో డ్రైవర్, నాగల్‌గిద్ద

ఆటోల కొనుగోలుకు కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇప్పించాలి



స్వయం ఉపాధి పొందడం కోసం ఆటోలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించాలి. నేత కార్మికులు, గీతా కార్మికులకు ఇస్తున్న మాదిరిగా మాకు కూడా పింఛన్ ఇప్పించాలి. డబుల్ బెడ్‌రూం గృహాలు కూడా ఇవ్వాలి.

- రాజు, ఆటో డ్రైవర్ , దామర్‌గిద్ద

విద్యార్హతతో నిమిత్తం లేకుండా ఆటో డ్రైవర్లందరికీ లైసెన్సులు ఇవ్వాలి



ఆటోలు నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న ఆటోవాలాలందరికీ విద్యార్హతతో నిమిత్తం లేకుండా డ్రైవింగ్ లైసెన్సులు ఇవ్వాలి. నారాయణఖేడ్ ప్రాంతంలో ఆటోలపై ఆధారపడి దాదాపు ఐదు వందల మంది వరకు జీవనం కొనసాగిస్తున్నారు. ఆటోలపై ఆధారపడిన వారికి స్వంత ఆటోల కొనుగోలు చేసేందుకు కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించాలి.

- చిరంజీవి, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి